కోలిమ్మ సమస్త మేహవ్యాధులకు
మొదటిసెలలోనే 40% నివారణ!
బొళ్లికి కూడ గ్యారంటీ!!!
మాలెపిన్ అమోఘజౌషధం
వివరములకు:- గ్రంథే రఘురామ గుప్త,
అమర జ్యోతి ప్రాడక్ట్స్,
మార్కాపురము. - కర్నూలు జిల్లా.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 190

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

320743

గురువారం 8-10-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

మీ ఆరోగ్యమునకు
ఉచిత సలహా
సంప్రతించండి:
ఉత్తర్ ఆయుర్వేద
ఆస్కా (ఒరిస్సా)
(ఇది ఒక సహకార సంస్థ)

చైనా తప్పుదిద్దుకొని సేనలు ఉపసంహరిస్తేనే చర్చలకు అవకాశం

నెహ్రూ-నెవిన్ చర్చలు

మెక్‌మాహన్ రేఖ గురించి

న్యూఢిల్లీ, అక్టోబరు 6: భారత, బర్మాలతో చైనా సరిహద్దుగా పరిగణిస్తున్న మెక్‌మాహన్ రేఖ గురించి బర్మా ప్రధాని జనరల్ నెవిన్ భారత ప్రధాని నెహ్రూతో అక్టోబర్ ఎనిమిదవ తేదీన న్యూఢిల్లీలో చర్చించవచ్చునని తెలుస్తున్నది.

జనరల్ నెవిన్ ఐక్యఅరబ్ రిపబ్లిక్, పాకిస్తాన్‌లు సందర్శించి రంగూన్ తిరిగి వెడుతూ ఎనిమిదవ తేదీన ఢిల్లీ వేరుకుంటారు. భారతి రాజధానిలో ఆయన మూడు రోజులు వుంటారు.

కరాచీలో మంతనాలు

జనరల్ నెవిన్ నేడే కరాచీనుంచి కరాచీ చేరుకొన్నారు. బర్మా - పాకిస్తాన్ సంబంధాలను గురించి అయూబ్ - నెవిన్‌లు లోతు చర్చిస్తారు.

లఘుపరిశ్రమలకు 200 కోట్లు పెట్టుబడి

తృతీయ ప్రణాళికలో కేటాయించాలని సూచన

పూరీ, అక్టోబరు 7: తృతీయ పంచవర్ష ప్రణాళికలో లఘు పరిశ్రమలకు 200 కోట్ల రూపాయలు కేటాయించాలని తన ఉపసంఘం చేసిన సూచనను అఖిల భారత లఘు పరిశ్రమలబోర్డువారు ఆమోదించారు.

లఘు పరిశ్రమలకు యిచ్చే బ్యాంకుల అప్పులకు పూచీ యిచ్చే పథకానికి కూడా ఈ బోర్డువారు ఆమోదించారు. రిజర్వుబ్యాంకి డైరెక్టర్ బి. కె. మదన్ పిద్దంచేసిన ఈ పథకం ప్రకారం బ్యాంకులు యిచ్చిన అప్పులను దఫాలవారీగా లఘు పరిశ్రమలు చెల్లించలేనప్పుడు వచ్చే నష్టం కొంతవరకు భరించే సంస్థలను ఏర్పాటు చేయడమే ఈ పథకంలో ప్రధానసూత్రంగా వుంది.



పన్నెన్నుగ సంరక్షణ సప్తాహ సందర్భంలో ఈ నెల 1 వ ఆంధ్రరాజధానిలో జరిగిన ఊరేగింపు.

కృశ్చేవ్ జీవితంపై రు 2 కోట్లకు భీమా

న్యూయార్క్, అక్టోబరు 7: రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ఇటీవల అమెరికాలో స్వయటించినప్పుడు, లండన్‌లోని లాయడ్స్ కంపెనీ, మరొకొన్ని అమెరికా కంపెనీలు కలిసి ఆయన జీవితంపై రు. 1.42 50,000 నుంచి రు. 1,90,00,000 వరకు భీమా చేశాయని "న్యూస్ వీక్" పత్రిక ఈవేళ ప్రకటించింది.

ఈ భీమా పాలసీ ఎవరు తీసుకున్నదీ అమెరికా భీమా వ్యాపారస్థులు చెప్పటంలేదు కాని, సోవియట్ నాయకునకు ఆతిథ్యం ఇచ్చిన అమెరికన్ కంపెనీలు, వర్గాలు తీసుకున్నాయని అభిజ్ఞవర్గాలవారు తెల్పారు.

లండన్‌లోని లాయడ్స్ కంపెనీ ప్రతినిధి ఒకరు ఈ పాలసీనిగూర్చి తమ కేమి తెలియదనీ, ఇది కేవలం భీమా వ్యాపార విధానాలను నిర్ణయించేవారికి సంబంధించినదనీ చెప్పారు.

రష్యా రాకెట్ చంద్రమండల ప్రదక్షిణం

అంగారక గ్రహంలో జీవజాలం: సోవియట్ పరిశోధన

మాస్కో, అక్టోబర్ 6: క్రిందటి ఆదివారంనాడు సోవియెట్ యూనియన్ ప్రయోగించిన "మూడవ లూనిక్" భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 7-46 గంటలకు చంద్రమండలానికి అతి చేరువ ప్రదేశం చేరుకుని చంద్రగోళ ప్రదక్షిణం ప్రారంభించినట్లు, సోవియెట్ అధికారహర్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

చంద్రమండలానికి 4375 మైళ్ళ దూరంవరకు సోవియెట్ కాస్మిక్ రాకెట్ (మూడవ లూనిక్) పయనించింది. అంతకంటె దగ్గరకు రాకెట్ వెళ్ళలేదు. అచ్చట కక్ష్యలో మూడవ లూనిక్ ప్రవేశించి చంద్రుని చుట్టు పరిభ్రమణం ప్రారంభించిందని "టాస్" విపులీకరించింది. రాకెట్‌లోని అగ్గిపరికరాలు నిక్షేపంగా పని చేస్తున్నవి.

చంద్రమండల ప్రదక్షిణం పిమ్మట భూమికి 1250 మైళ్ల ఎత్తుకు తిరిగివచ్చి పరిభ్రమణం చెయ్యగలదనికూడా "టాస్" తెలియచేసింది. అది ఎంతకాలమైనా భూప్రదక్షిణం చెయ్యగలదట.

శుక్ర, అంగారకులపద్దకు పరిశోధన కేంద్రాలు

రాకెట్‌ల గమనగతిని పరిగణించనా వేయడానికి, అంతరిక్షంలో రాకెట్ పరికరాలను కంట్రోలు చేయడానికి ప్రత్యేక పద్ధతులను సోవియెట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారని, మున్ముందుగాక, శుక్రగ్రహాల చుట్టూ పరిభ్రమించే పరిశోధన కేంద్రాలను దాని పంపబోతున్నారనికూడా "టాస్" పేర్కొన్నది.

అంగారక గ్రహంలో కాల్వలు వున్నవని, వృక్షజాతికూడా వున్నదని ఇప్పుడు భావిస్తున్నారు. ఇదిఎంతవరకు నిజమో పరిశోధన కేంద్రాలను పంపితే తేలిపోవచ్చు.

అంతరిక్షంలో మానవుడు

"ఆహార సమస్య"పై రష్యా ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబరు 6: అంతరిక్షయానంలో మానవుడు ఎదుర్కొనవలసిన సమస్యలను గురించి సోవియెట్ పరిశోధన సంస్థలు అనేకం అనేక పరిశీలనలు జరుపుతున్నట్లు మాస్కోనుంచి వెలువడే "మెడికల్ వర్కర్" అనే వార్తాపత్రిక వెల్లడించింది.

సోవియెట్ విజ్ఞానశాస్త్రవేత్త శ్రీ జి. అగ్యువోవ్ అంగుళాల ఒక వాంపం ప్రాంతాన్ని అంతరిక్షయానంలో మానవుడు తరచుగా ఆహారం స్వీకరించవలసి వుంటుందని, కొద్దికొద్దగా భుజించినా మూడు నాలుగు గంటల కొకసారి అయినా భోజనం పడాలని పేర్కొన్నట్లు "టాస్" ప్రకటించింది. అంతరిక్ష ప్రయాణీకునికి నోటిలో నికి ఆహారం, నీరు సరాసరి పంపే ప్రత్యేక ఆటోమాటిక్ సాధనలను రష్యాలో యిప్పుడు తయారు చేస్తున్నారట.

చంద్రమండలంలో జీవజాలం వున్నదా అన్న విషయాన్ని మరింత విపులంగా పరిశీలించేందుకు తగు ప్రతిపాదికను మూడవ లూనిక్ ఏర్పాటు చేసినదని మరొక సోవియెట్ శాస్త్రజ్ఞుడు శ్రీ గావిత టిఖోవ్ నల్లడించినట్లు "టాస్" ప్రకటించింది.

పూర్తి పరిణతి చెందని ప్రాణికోటి కనుమరుగైన చంద్రమండల ప్రాంతాలయలలో వున్నవని భావించడానికి కొన్ని నిదర్శనాలు వున్నట్లు శ్రీ టిఖోవ్ తెలియజేశారు. భూమినుంచి కనిపిస్తున్న చంద్రమండలం అంచులలో కూడా జీవజాలం వుండవచ్చునని ఆయన అన్నారు.

అంగారక గ్రహంలో ప్రాణి వున్నదేమో తెలుసుకొనేందుకై పరిశోధన కేంద్రాలను పంపే సుదినం కూడా బహుశా దగ్గరకువచ్చిందని శ్రీ టిఖోవ్ పక్కొడించారు.

చైనా, రష్యాల మధ్య విభిన్న ధోరణులు

అమెరికా విదేశీ మంత్రి శ్రీ హెర్టర్ వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబరు 6: అంతర్జాతీయ సమస్యలను బలప్రయోగంద్వారా కాక, శాంతియుతమైన పద్ధతులలో పరిష్కరించుకొనాలనే విషయంలో రష్యా, చైనాలు విభిన్నమైన మార్గాలను అనుసరిస్తున్నవనడానికి తగిన సూచనలు కానవస్తున్నవని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ నేడిచ్చట పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

కమ్యూనిజం ప్రపంచానికి నాయకత్వం తనదేనని ఇంకా వాదిస్తున్న సోవియట్ రష్యా, తన కూటంలోని ఇతర దేశాలు కోనసాగించే చర్యలకు కొంతవరకైనా బాధ్యత వహించవలసి వుంటుందని కూడా ఆయన అన్నారు.

చైనా ప్రతిపత్తి

ప్రధాని చౌ-ఎన్-లై వాదన

పెకింగ్, అక్టోబర్ 6: అంతర్జాతీయంగా ప్రధానమైన సమస్యలలో, అవి ప్రపంచ శాంతికి సంబంధించినవైనా లేదా తన శాంతి ప్రయోజనాలకు చెందివున్నవైనా చైనా జాతీయ దృష్టిలో హక్కులు, తమకు వుండితీరాలని వాదిస్తూ, చైనా ప్రధాని చౌ-ఎన్-లై-గ్రాసిన వ్యాసం నేడిచ్చట ప్రచురించబడింది.

"మహాత్మ్యమైన 10 వ వర్షగ్రంథి", అనే శీర్షికతో రాయబడి, 1949 నుంచి కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యాన చైనా సాధించిన విజయాలను సమీక్షిస్తున్న ఈ వ్యాసాన్ని కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్సు డెయిలీ" నేడు ప్రముఖంగా ప్రచురించింది.

"తైవాన్ (ఫార్మోజా) ఇంకా అమెరికా ఇంపీరియలిస్టుల ఆక్రమణలో నేవున్నప్పటికి, చైనా ప్రజలు తప్పకుండా దాని విముక్తిని కూడా సాధించగలరు: ఏ మహా శక్తి గానిని అరికట్టలేరు" అంటూ శ్రీ చౌ-ఎన్-లై ఈ వ్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

"అంతర్జాతీయ వ్యవహారాలలో చైనాను మినహాయించి, ఏకొనికిని చేకూడనికి అమెరికా ఇంపీరియలిస్టులు ఇంకా ప్రయత్నిస్తూనే వున్నారు. అయినప్పటికి ఈప్రయత్నాలు విఫలమౌతూనే వున్నాయి. ఒకప్పుడు బలహీనంగా వున్న చైనా ఈనాడు శక్తివంతంగా, సంపదలతో విలసిల్లుతున్నది."

చైనాలో భారత కమ్యూనిస్టులు

మావ్, లీషాచీలతో సమావేశం

లండన్, అక్టోబరు 6: చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావ్-సే-టుంగ్, చైనా ప్రభుత్వం అధ్యక్షుడు లీషాచీలు నేటి మధ్యాహ్నం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. కె. ఘోష్‌నూ, ఆయన నాయకత్వాన చైనా రిపబ్లిక్ దర్శనం వారి కోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులను కలుసుకున్నట్లు నవచైనా వార్తాసంస్థ నేడు పెకింగ్ నుంచి ప్రకటించింది.

అరుగురు కన్నబిడ్డలను కాల్చి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

సబ్ ఇన్‌స్పెక్టర్ ఘోర దురంతం

ఆగ్రా, అక్టోబరు 6: నిన్న సాయంత్రంలో హమండీ ప్రాంతంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ సయ్యద్ అలీనబీ తన ఆరుగురు పిల్లలను రివాల్వర్‌తో కాల్చి, ఆ రివాల్వర్‌తోనే ఆత్మహత్య చేసుకున్నాడని నగర పోలీసులు ఈ వేళ తెల్పారు. గాయపడిన ఆరుగురు పిల్లలలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు.

మిగతా నలుగురు పిల్లలను ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో 12 సంవత్సరాల వయస్సు గల బాలిక బాగా కోలుకుంటోంది. ముగ్గురు పిల్లల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఈసంఘటన సంభవించినప్పుడు సబ్ ఇన్‌స్పెక్టరు భార్య, మరొక కూతురు తమ బంధువుల ఇంట్లో ఉన్నారు. సబ్ ఇన్‌స్పెక్టరు ఈ ఘోర కృత్యానికి ఎందుకు పూనుకున్నాడో వంటనే తెలియలేదు కాని, అతడు వ్రాసి ఉంచిన ఈ లేఖ ఒకటి పోలీసులకు దొరికింది. దర్యాప్తు సాగుతోంది.

కంభంలో ముగ్గురి మరణం

నూనె డబ్బాకు నిప్పు అంటురున్న ఫలితం

కర్నూలు, అక్టోబరు 6: ఇక్కడికి 80 మైళ్ళలో ఉన్న కంభంలో గత ఆదివారం, మంజే నూనె ఉన్న ఒక డబ్బాకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొన్నది. ఆమంటలో ఆరుగురికి బాగా గాయపడ్డారు. వారిలో ఒకరు వెంటనే మరణించారు. ఇక్కడి ఆసుపత్రిలో ఇంకో ఇద్దరు మరణించారు. మిగతా ముగ్గురి స్థితికూడా ప్రమాదకరంగా నే ఉన్నదట.

దురహంకారంవల్ల చిరకాల భారతమైత్రి కోల్పోగలరని సమితిలో మీనన్ హెచ్చరిక

"శాంతికాంక్షను శరణాగతిగా భావించతగదు"

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 7: భారత భూభాగంపై దురాక్రమణ జరిపిన దళాలను చైనా ఉపసంహరించు కొనకపోవడం భారత దేశం సహించజాలదని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు తిరిగి హెచ్చరించారు.

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రపంచ వ్యవహారాలపై చర్చ సందర్భంలో నిన్న భారత రక్షణమంత్రి ప్రసంగిస్తూ చైనా ఆలోచనా రహితంగాను, దురహంకారంతోను వ్యవహరించి భారత్‌తో మైత్రిని పోగొట్టుకొన సాహసించదనీ, చైనా తన తప్పు దిద్దుకొని, భారతభూమినుంచి చివరి చైనా సైనికుణ్ణి సయితం ఉపసంహరించుకోగలదనీ తా నాశిస్తున్నానని చెప్పారు.

ప్రపంచవ్యవహారాలపై చర్చలో చివరికే భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కృష్ణమీనన్.

శాంతియుత సంప్రతింపులద్వారానే చైనా-భారత సరిహద్దు సమస్యపరిష్కారం కావాలని తాను విశ్వాసిస్తున్నానని అయితే, శాంతి మార్గమంటే దాపోహ మంటున్నామని చైనా వారు గురుభిప్రాయపడరాదని శ్రీ మీనన్ విశదపరిచారు. భారతఖండం నుంచి తరలిపోవలసిందిగా చైనావారికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ కృష్ణమీనన్ ఇంకా యిలా ప్రసంగించారు:

"ఏదేశమైనా తనకు తానుగాచేసే నిర్ణయాలవల్ల సరిహద్దులు మారవు దస్త్రాలద్వారానే కొద్ద సర్దుబాట్లు చేసుకోవడం సాధ్యమౌతుంది.

"భారత్‌తో ఎంతో మైత్రితో వుంటున్న చైనాయే భారత్‌పై దురాక్రమణకు ఒడికట్టడం అత్యంత విషాదకరం. చైనా చర్యను భారతీయులు నిరసిస్తున్నారు.

"ఏసమస్యనైనా శాంతి మార్గం ద్వారా చర్చలు జరిపి పరిష్కరించడానికి భారత్ తీవ్రకృషి జరుపుతుంది. మమ్ములను చెదరకొట్టడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ఒక్కరూ చెదిరిపోరని గ్రహించాలి. చైనా తాను ఆక్రమించిన భారతీయ ప్రదేశాలనుంచి వెడలిపోనిదే చర్చలకు అంగీకరించము.

"నామాటలు చైనా చెవినిపడతాయని అనుకొంటున్నాను. వివేకంలేకుండా దురహంకారంతోనూ వ్యవహరించి భారత-చైనాల మైత్రిని చైనాభగ్నం చెయ్యదనీ, తప్పు సవరించుకొని మా జన్మభూమినుంచి చివరి సైనికుని సయితం చైనా పిలిపించి చేసుకోగలదని ఆశిస్తున్నాను.

"మేము చైనా గగనవీధిలో చొరపడలేదు. సముద్రప్రాంతంలో ప్రవేశించనూలేదు. ఇంకా ఏ విధంగా నూ దురాక్రమణకు దిగలేదు.

"భారత్ యుద్ధోన్మాదికాదు. చైనా భారత్ వివాదం సంప్రతింపులద్వారా, శాంతిపూర్వకంగానే పరిష్కారం కావాలి.

"మేము శాంతి కోరుతున్నామంటే దాపోహ మంటున్నామని భ్రమించరాదు. ఎటువంటి దురాక్రమణను మేము సహించేదిలేదని గ్రహించడం మంచిది.

సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం ఈతరంలో అత్యద్భుత సంఘటనగా శ్రీ కృష్ణమీనన్ అభివర్ణించి ఇంకా యిలా అన్నారు.

"అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గించడానికి ఐక్యరాజ్య సమితి నెలుపల కృషి జరుగుతున్నది. సంప్రతింపులు జరుపగలస్థితిలోవున్నా వారు తమలక్ష్యం సాధించడానికి ఏమాత్రపు అవకాశం వచ్చినా చేజార విడుచుకోరాదు. అటువంటివారి కృషి ఫలించాలని సమితి సభ్యులమైన మేము కోరుకొంటాము."

"అంగుళంస్థలమైనా చైనా కివ్వరాదు"

జయప్రకాష్ వివరణ

బొంబాయి, అక్టోబరు 7: భారత ప్రజలు ప్రధాని నెహ్రూకి పూర్తిగా బలపరచి చైనా దురాక్రమణనుంచి దేశాన్ని రక్షించవలెనని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గతరాత్రి యిక్కడ అభ్యర్థించారు.

ప్రజాసోషలిస్టు, రిపబ్లికన్ పార్టీలు చైనా దురాక్రమణను ఖండించేందుకై ఏర్పాటుచేసిన సభలో శ్రీ జయప్రకాశ్ ప్రసంగిస్తూ దురాక్రమణపరునికి అంగుళం చేలైనా విడువరాదన్నారు.

శ్రీ కృష్ణమీనన్‌లో తనకు విశ్వాసం లేదని శ్రీ జయప్రకాశ్ అన్నారు. సరిహద్దులలో సంక్షోభం ఏర్పడివుండగా రక్షణమంత్రి విదేశం వెళ్ళారని ఆయన విమర్శించారు.

తేయాకు పరిశ్రమ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 7: భారతదేశంలో ఈశాన్య ప్రాంతంలోని తేయాకు పరిశ్రమకు ప్రభుత్వం, ఒక ప్రత్యేక మండలిని నియమించవచ్చునని భావిస్తున్నారు. అలాంటి మండలి ఒకటి వేయాలన్న కార్మికుల కోరికను బెంగాల్, అస్సాం ప్రభుత్వాలు కూడా సమర్థించి ఉన్నాయి.

రేపల్లె పాలకసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాసం

రేపల్లె, అక్టోబరు 7: రేపల్లె పురపాలకసంఘం అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు గొల్లపూడి విజయరామయ్య, యన్నంచన్నయ్యగారలపై రెండు అవిశ్వాస తీర్మానాలను ఈ నెల 6, 7 తేదీలలో జరిగిన పురపాలకసంఘ సమావేశాలలో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశాలకు తేవాలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పి. అచ్యుత మీనన్ అధ్యక్షత వహించారు.

మొత్తం 16 గురు సభ్యులకుగాను నిన్నటి సమావేశానికి 13 గురు సభ్యులు వచ్చారు. వోటింగ్ జరగబోయేముందు శ్రీ అబ్బుల్లా బేగ్ అనే సభ్యుడు ఒక ఆక్షేపణ చెప్పగా సభాధ్యక్షుడు తోసేశారు. దానిమీదట ఆ సభ్యుడు సమావేశంనుంచి వెళ్ళిపోయినారు. మిగతా 12 మంది సభ్యులూ అవిశ్వాస తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. (స్వ. వి.)

భీమవరం పురపాలక సంఘం

అధ్యక్షుని ఎన్నిక హడావుడి

భీమవరం, అక్టోబరు 7: భీమవరం పురపాలక సంఘం ఎన్నికల ఈ నెల 14 వ తేదీన జరగాలని పరిపాలక సభ కక్షిలెక్కగు నిర్ణయించారు. ఎన్నికల సందర్భంలో అభ్యర్థిత్వ పత్రాలను దాఖలు చేసేప్పుడైనే పార్టీల ప్రసక్తి రాలేదుగాని, గెలిచిన తరువాత ముగ్గురు సభ్యులు తాము కమ్యూనిస్టులమనీ, జిల్లా కమ్యూనిస్టుపార్టీ సూచనల ప్రకారం అధ్యక్షునిఎన్నికలో వ్యవహరిస్తామని ఇప్పుడు అంటున్నారని తెలిసింది.

మాజీ అధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణం, శాసనసభ్యుడు శ్రీ ఎన్. వెంకట్రామయ్య అధ్యక్షుపదవికి పోటీ చేసారని తెలిసింది. ఇద్దరూ తమ తమ బలాబలాలను సమీకరించుకొంటున్నారట. (స్వ. వి.)

భాయీసాబ్!

"తెస్తా! తెస్తా!! జరీచీరే తెస్తాలే. ఈ విజయదశమి హడావుడి అయిపోనీయ్!"

వరదబాధితులకు సహాయం

శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: దేశంలోని వివిధ ప్రాంతాల్లోను వరదవల్ల కష్టనష్టాలకు లోనైన వారికి సహాయంగా, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికి విరాళాలు ఇవ్వవలసిందిగా ప్రధాని నెహ్రూ, ప్రజలకు నేడొక విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడు వర్షాకాలం, అస్సాం, కాశ్మీర్ రాష్ట్రాల్లో మహా ఉద్ధృతమైన వరదలలో ప్రారంభించిందనీ, ఇంకా బొంబాయి, ఆంధ్ర లాంటి వివిధ రాష్ట్రాల్లో చాలా విస్తారంగాను ప్రమాదకరంగాను వరదలు ముంచెత్తాయని ప్రధాని పేర్కొన్నారు.

భారత దేశపు
అత్యుత్తమ
వస్త్రములు
అరిస్టోక్రాట్
డిప్లొమాట్
సూటింగ్స్ మరియు
షాంటుంగ్ ప్రింట్స్
ఇతర సూటింగ్స్: సావరిన్, ట్రాడిషన్ అండ్ మిస్టర్ 58
GWALIOR RAYON FABRICS
నిర్మించువారు:
గ్వాలియర్ రెయాన్
ఇతర ప్రత్యేకతలు:
షార్క్ స్కిన్స్, షర్టింగ్స్, టేపెస్ట్రీస్ అండ్ వెల్ వెట్స్
ది గ్వాలియర్ రెయాన్ సిల్క్ మేనుఫ్యాక్చరింగ్ (కంపెనీ) లిమిటెడ్,
బొంబాయి (స్థానికం)
ఏజంట్లు: మెస్సర్స్ కిషన్‌చంద్ హెల్లారాం (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్,
8/4, గోడౌన్ వీధి, మద్రాసు - 1.

S. S. L. C. పాసు అయ్యి చదువు హింసి ఉచితముగా బోధింపబడును. వివరములకు 8 న. పై. చంపుకు.

శ్రీ జగదీష్ బాలసంఘం,
24/287, కన్నాలు సేలు, విజయవాడ-2.

ట్రేడ్ మార్కులను, డిజైనులను, పేటంట్లను కాపీరైట్లను ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వివరములు ఉచితంగా పంపెదము. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి:
L.R. Swami, Royapettah, Madras-14.

ప్రకటన

విజయవాడ తాలూకా కొత్తపల్లూరు శివారు పల్లూరుపాలెం, బందరు కాల్వ సులోబీలో, మా కన్నతల్లి భాగస్థులు తాలుకు 19 H.P. గల బాయిలరు, 12 H.P. గల స్టీమ్ యంజను, 70 H.P. గల కరెంటు మోటారు, 300 బస్తాలు ఆరుగుల కొగిన పొట్టు కళ్ళం, టెలిఫోన్ అవకాశముల శ్రీ సీతారామాంజనేయ బాయిల్డు & రైస్ మిల్లు అను పేరుగల మిల్లును 14-10-59 to 14-10-63 తేదీ వరకు సుత్తిగా కొలుయిచ్చుటకు 14-10-59 తేదీన రెండు గంటలు లగాయితు సదరు మిల్లు ఆవరణలో బహిరంగముగా పాట జరుపబడును. పాడదలచినవారు వివరములకు—

కంభంపాటి గోపాలకృష్ణయ్య,
ఫోన్ నెం. 186, సూర్యారావుపేట, విజయవాడ-2. —NVKR

నాగార్జున సాగర్ (డామ్)

టెండరు నోటీసు

నెం. 14/WS/T/59-60 తేదీ 29-9-59

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మెటీరియల్స్ డివిజన్, నాగార్జున సాగర్ డాం, వారు, విజయపురి వార్తు, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు పక్షాన యీ క్రింది పనికి సీలువేసిన టెండర్లను 27-10-59 తేదీ పా॥ 4 గంటల వరకు దాఖలు చేసికొని అదేదినము సా॥ 4-05 గంటలకు దాఖలైన టెండర్లను తెరిచెదము.

ఈ ప్రాజెక్టుకు చెందిన 'ఏ' క్లాసు కంట్రాక్టర్లు, లేక ఆంధ్రప్రదేశ్ స్టేటు పి. డబ్ల్యు. డి. లేక సెంట్రల్ పి. డబ్ల్యు. డి, కంట్రాక్టర్లు, యీ పనికి టెండరు పెట్టుటకు అర్హులు. టెండరు షెడ్యూల్లు కొనదలచినవారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్, విజయపురి వార్తు, వారికి పెట్టు 1 టికి రు. 10/- వంతున 30-9-59 తేదీ 26-10-59 తేదీ మధ్య ఆఫీసు పని చేయు వేళలలో చెల్లించి పొందవచ్చును.

కంట్రాక్టు ఫారము: లంప్‌సమ్

పూర్తిచేయవలసిన కాలము: ఆరు నెలలు

పనిపేరు.	ధరావత్తు సొమ్ము.
కుడి, ఎడమగట్టుపైన 3" నుండి 3/4" పరిమాణం గల గ్రానైట్ తియారు చేయుట, పట్లయి చేయుట.	రు. 11,165 (పదకొండు వేల నూట అరవై అయిదు రూపాయలు మాత్రం.)

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 16

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారు యీ క్రింది పనులకు 2-11-59 తేదీ మ॥ 12 గం॥ల వరకు సీలువేసిన టెండర్లు దాఖలు చేయగోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	పని ఎస్టిమేటు సుమారు విలువ	చెల్లింపు కనీస బయానా
1.	గుణదలవద్ద అదనపు లూప్ కొరకు గిట్టు వేయు మట్టి పని (నిల్చిపోయిన పనులు)	రు. 30,000	రు. 400
2.	రాజమండ్రి: యార్డు రీయాడలింగ్ పనులకు సంబంధించి, రెండవ ఫ్లాట్ ఫారంమీద 4 సీట్లుగల ఫ్లష్ అవుట్ లెట్రీనులు కట్టుట, ఐలాండ్ ఫ్లాట్ ఫారం మీది రెండు గ్రౌత్ డ్రైనైజ్ లెట్రీనులను ఫ్లష్ ఔట్‌గా మార్చుట, వెయిటింగ్ హాలు కు సెప్టిక్ టాంకు డ్రైనేజి కలుపు ఏర్పాట్లు చేయుట విజయవాడ డివిజన్	21,587	648

షరా:- 1. టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేదీ 29-10-59 మ॥ 3 గం॥లు.
2. చీఫ్ కెమిస్టు, మద్రాసు లేక డివిజనల్ పేమాస్టరు, విజయవాడ వారిచే బయానా సొమ్ము తీసికొనుటకు ఆఖరు తేదీ 31-10-59 మ॥ 12 గంటలు.
3. చీఫ్ కెమిస్టు, మద్రాసు, లేక డివిజనల్ పేమాస్టరు విజయవాడ లేక యీ రైల్వేమీద యే స్టేషను మాస్టరుకుగాని పైపనికి రు. 10/- కంటరాక్టరు ఖరీదు క్రింద చెల్లించి పొందిన రశీదు దాఖలు చేసి. డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) విజయవాడ, వారి ఆఫీసు నుండి టెండరు ఫారములు పొందవచ్చును.
4. టెండరు ఫారములకు చెల్లించిన మొత్తము యే పరిస్థితిలో కూడా వాపసు చేసుబడదు. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) విజయవాడ, వారి ఆఫీసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

విజయవాడ మునిసిపల్ కమిషనర్ & స్పెషల్ ఆఫీసరుగారిచే యీ క్రింద వివరింపబడిన పనులకు నిర్ణయించిన ఫారములలో సీలువేసిన టెండర్లు 20-10-59 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు లేదా అంతకుముందుగా దాఖలు చేసికొనబడును. అదే దినము మునిసిపల్ ఆఫీసులో సాయంత్రం 4-30 గంటలకు కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుగారిచే దాఖలైన టెండర్లు తెరువబడును. ఏ కారణములు తెలియపర్చకనే టెండరును అంగీకరించుటకుగాని, యే టెండరు నైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించుటకుగాని, అన్ని అధికారములు మునిసిపల్ కౌన్సిలువారికి గలవు. 19-10-59 తే మధ్యాహ్నం 3 గంటలవరకు, ఒక్కొక్క అయిటమునకు యెగువగా తెలియపర్చిన మొత్తమును మునిసిపల్ ఖజానాలో చెల్లించినవారికి టెండరు ఫారములు విక్రయింపబడును. కంట్రాక్టు డాకుమెంట్లు సూపరింటెండెంటు వారు, మునిసిపల్ ఇంజనీరువారి ఆఫీసులో ఆఫీసు పని దినములలో ఆఫీసు పని వేళములో చూచుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు మొత్తము	అదన ధరావత్తు మొత్తం	టెండరు ఫారం ఖరీదు
1.	పబ్లిక్ హెల్త్ డివిజన్ పనుల క్రింద పనులలోని అన్ని డ్రైనేజ్ లెట్రీనులకు, సెప్టిక్ టాంకులకు, మెయిన్ డ్రైనేజ్ మరమ్మతుపనులు సం॥ 1959-60లో తూర్పు భాగమునందు గోడ్డు మెయింటెనెన్సు పనులు	రు. 10000	రు. 250	రు. 250	రు. 2.00
	1. గ్రూప్ I	45700	1144	1144	2.00
	2. గ్రూప్ II	27800	695	695	2.00
	3. గ్రూప్ III	10800	270	270	2.00
	4. గ్రూప్ IV	35600	890	890	2.00
	సం॥ 1959-60లో పడమట భాగమునందు గోడ్డు మెయింటెనెన్సు పనులు				
	1. గ్రూప్ I	15200	380	380	2.00
	2. గ్రూప్ II	4000	100	100	2.00
	3. గ్రూప్ III	49800	1245	1245	2.00
	4. గ్రూప్ IV	5400	135	135	2.00
	శ. జి. మార్కెట్‌లో వాడుటకు హైడ్రాలిండ్స్ సప్లయి చేయుపని	2600	180	...	2.00

విజయవాడ మునిసిపల్ ఆఫీసు, విజయవాడ-1. } జే. మోహనరావు, మునిసిపల్ కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు.

కన బడుటలేదు

అడ్రసు, పాలకొల్లు అచ్చిగొట్టు పాలెం, నర్సాపురం తాలూకా, వెస్టు గోదావరి జానపాముల కొండలరావు. నా మేనకోడలు 28-9-59 నుంచి కనపడటంలేదు. గాన కనపడిన వారికి ఈ ఫోటోలోఅమ్మాయిని తీసుకొచ్చి అప్పజెప్పిన యెడల 50.0.0 బహుమతి యివ్వబడును.

P.U.C.(లేక)S.S.L.C.(లేక)H.S.C.

పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి; విద్యార్థులకు శిక్షణ యివ్వబడును.

పామల్ & రైల్వే టెలిగ్రఫిస్టులుగను; సిగ్నలర్సుగను, అసిస్టెంట్ స్టేషను మాస్టర్లుగను, వైర్ లెస్ ఆపరేటర్లుగను మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను పని చేయుటకు శిక్షణ యివ్వబడును. పూర్తి వివరములకు 50 న. పై. M. O. ద్వారా పంపవలయును.

Principal
A. T. & W. T. College
Pothurivari thota, Guntur-1.

దక్షిణ రైల్వే

తెలుగు టైమ్ టేబిల్ నెం 17లో సవరణలు

పై టైమ్ టేబిల్ నందలి 41 వ పేజీలో రెండవ కాలములో ట్రెయిన్ నెం. P. M. 4 పాస్నెరి-మద్రాసు లోకల్ హాల్టింగ్ క్రింద తెలిపిన రాక పోకల వేళలు, మూడవ కాలములోని ట్రెయిన్ నెం. 8, హౌరా-మద్రాసు మెయిల్ వేళలుగాను, ఆ కాలములో చూపబడినవి పైపాస్నెరి - మద్రాసు వేళలుగాను సవరించి చదువుకొనగోరడమైనది. ఈ అచ్చుపొరబాటుకు మిక్కిలి విచారిస్తున్నాము.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆంధ్ర ప్రాంతంలోని కంపౌండర్లను, ఫార్మసిస్టులను, ఫార్మసిస్టులఫస్టురిజస్టరులో రిజిస్ట్రేషన్ చేయుట.

ప్రకటన

1948 సంవత్సరపు ఫార్మసీ చట్టం యొక్క 32 సెక్షన్ తాలూకు 1 వ ఉపసెక్షను ననుసరించి దరిమిలా రిజిస్ట్రేషన్ నిమిత్తమై ఈ రాష్ట్రపు సెకండరీ స్కూలు లివింగ్ సర్టిఫికెట్టు పరీక్షను మెట్రిక్యులేషన్ పరీక్షతో సమానంగా పరిగణింపవలెనని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంలో ఒక అభ్యర్థి సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికెట్టు పరీక్షలో ఉత్తీర్ణుడైనాడని ప్రకటించుటకుగాను అతనికు సబ్జెక్టులను ఒక పర్యాయం తీసుకున్నా లేక తీసుకోకపోయినాసరే ఈ దిగువ శాతం మార్కులను పొందవలెనని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

ఇంగ్లీషు...	35 శాతం
మాతృభాష లేక ప్రాంతీయ భాష...	35 శాతం
మిగిలిన మూడు సబ్జెక్టులు...	
ఏ పని 2 సబ్జెక్టులలో	35 శాతం;
మూడవ సబ్జెక్టులో	25 శాతం.

కాబట్టి ఫార్మసిస్టుల ఫస్టురిజస్టరులో రిజిస్ట్రేషనుకు అర్హులయినవారు ఫస్టు రిజిస్టరులో రిజిస్టరు చేయించుకోనట్టి కంపౌండర్లు ఫార్మసిస్టులను పై ప్రకటనను గమనించవలెను. అట్టివారు నాన్ మెట్రిక్యులేట్లయినవుండి పైన పేర్కొనబడ్డ శాతం మార్కులను పొందనట్లయితే వారు 'సామాన్య పరీక్ష' నిమిత్తం గుంటూరు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుకు దరఖాస్తు పెట్టుకోవలెను. అలా "సామాన్య పరీక్ష"లో ఉత్తీర్ణులైనట్లయితే వారు దరిమిలా రిజిస్టరులో రిజిస్ట్రేషనుకు అర్హులు కావలరు. 'సామాన్య పరీక్ష'ను గుంటూరు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు నిర్వహించగలరు. ఫార్మసిస్టుల ఫస్టు రిజిస్టరులో రిజిస్ట్రేషనుకు అర్హులై వుండి కూడా 1-12-1957 తేదీ లోపుగా రిజిస్టరు చేయించుకోనట్టి కంపౌండర్లు, ఫార్మసిస్టులు రిజిస్ట్రేషన్ నిమిత్తమై హైదరాబాదులోని ఆంధ్ర ఫార్మసీ కౌన్సిలు రిజిస్ట్రారుకు దరఖాస్తు పెట్టుకోవలెను.

ఈ పరీక్షకు పెట్టుకోబడే దరఖాస్తులు గుంటూరు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుకు 10-10-59 తేదీ సా॥ 5 గం.లలోపుగా చేరవలెను. అభ్యర్థులు పూర్తిపేరు, చిరునామా తెలుపుతూ కంపౌండర్లకు డిస్పెన్సర్లకు యోగ్యమని రాష్ట్రప్రభుత్వం పరిగణించినట్టి పరీక్షకు సంబంధించిన డిప్లొమాలు లేక సర్టిఫికెట్ల పరిస్టేడ్ కాపీలను కూడా జతపరచి పంపవలెను.

పై పరీక్షకు ఇవ్వదలచిన అభ్యర్థులు గుంటూరు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రిలో 12-10-1959 తేదీ ఉదయం 9 గం.లకు రెసిడెంటు మెడికల్ ఆఫీసరు వారి ముందు హాజరు కావలెను.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి
గుంటూరు.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 6:— ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ గవర్నరు, శ్రీమతి సాచార్ కలిసి అక్టోబరు 10 తేదీ శనివారం సాయంత్రం 4 30 గంటలకు రాజభవనంలో సత్కార విందు చేస్తున్నారు.

ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ పర్యటనలో వారివెంట ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వుంటారు.

ముఖ్యమంత్రి 10 తేదీ ఉదయం 9-30 గంటలకు పుంగల్లు చేరి అక్కడ నుండి ప్రధానమంత్రితో కలిసి విమానంలో సాయంత్రానికి రాజధానికి తిరిగి వస్తారు.

అక్టోబరు 11 తేదీన ప్రధాన మంత్రితో కలిసి నాగ్ సాగర్ పవర్ ప్రాజెక్టు, 12 వ తేదీన నాగార్జున సాగర్ కువెళ్లి ఆరోజు సాయంత్రం 3-40 గంటలకు విజయవాడ చేరుతారు.

మరల 13 తేదీ ఉదయం 6-15 లకు విజయవాడలో బయలుదేరి 7.45 లకు చిత్తూరు చేరుకుంటారు. అక్కడ ప్రధాన మంత్రి సమాకొరకు నూలుమిల్లుకు శంకుస్థాపన చేసినతరువాత 8-30 గంటలకు బయలుదేరి నెల్లూరువెళ్లి అక్కడ జనంనుంచి ప్రధానమంత్రి వెంట తిరుపతివెడతారు.

చింతపూడి పంచాయతీ

చింతపూడి గ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు ఎన్. మారయ్య, ఎస్. లక్ష్మయ్య నాయుడు, బి. వెంకటసుబ్బయ్య, కె. గోపాలు, కె. కుప్పయ్య, డి. చిన్నస్వామి గారలు ఎన్నికైనారు. (స్వ. వి.)

చేతి గడియారములు, టేబుల్ గడియారములకు మంచి కమీషన్ మీద ఆర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత లిటిరేచరుకు వ్రాయండి.
Swissco (India), P.B. 10030, Fort, Bombay-1.

విజయవాడ ప్రిన్సిపల్ డి॥ముం॥కోర్టులో SC 784/1959

వాది: కోడూరు వెంటబుట్టాబావు.
ప్రతివాది: N.A. షరీఫ్, రాజమండ్రి.
పై వాది ప్రామిసరీనోటు బాకీ రు.254లు రాబట్టుకొనుటకు ప్రతివాదిమీద దావా చేయగా నోటీసునిమిత్తం దినం 12-10-59న వాయిదా వేసినారు. ప్రతివాదికి గల ఆక్షేపణలను వాయిదారోజున వుదయం 10గం॥లకు కోర్టువారితో మనవి చేసుకొని యెడల డిక్రీని ప్యాసుచేసెదరు.

D.R.S. పూర్ణచంద్రరావు,
వాది అడ్వకేటు.

ది ఈస్ట్రన్ మినింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.

అండమాన్/మద్రాసు సర్వీసు

m. v. "నికోబార్"

పైనౌక ప్రయాణీకులతో పోర్టుబ్లయర్ నుండి మద్రాసుకు 9-10-1959 తేదీ మద్రాసు చేరును. వార్తు క్వే చేరిన వెంటనే ప్రయాణీకులు నౌకనుండిదిగటం ప్రారంభిమగును.

ఏజంట్లు:
కే.పి.వి. మేక్ మహమ్మద్ రౌదర్ & కంపెనీ,
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్: 4972. తంతి: "Eastshipco"

టెండరు నోటీసు

కేంద్ర ప్రభుత్వ సహాయముతో చిత్తూరు జిల్లా బోర్డు క్రింద ప్రారంభించబడిన క్రొత్త ప్రాథమిక పాఠశాలకు కావలసిన శీకుమానులతో చేయబడిన కొయ్యసామానులు, పిల్లలకు బోధించు ఉపకరణములు గడియారములు, రైలుగంటలు మరియు బీగములు మొదలగునవి సుమారు రూ. 28,000/- మతింపుగల సామగ్రులను సరఫరా చేయుటకు 21-10-59 తారీకు సాయంత్రము 5-00 గంటల లోపున టెండర్లు సీల్డు కవర్లలో కోరబడుచున్నవి.

టెండరు ఫారములు మరియు ఇతర వివరములుగల సెట్టు రూ. 5-00 జిల్లా బోర్డు ఆఫీసువందు చెల్లించి పుచ్చుకొనవచ్చును.

షరా: పోస్టల్ ఆర్డర్లు తీసుకొనబడవు.

ఆర్. యం. రెడ్డి,
ఫారెస్టు స్పెషల్ ఆఫీసరు.
జిల్లాబోర్డు ఆఫీసు, చిత్తూరు 4-10-59

కలెక్టర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్, పాండిచ్చేరి

ఎవరు కొరకు, స్వాధీన పరచుకోబడిన సరకులు పాండిచేరి కస్టంహౌసు వద్ద 13-10-59 తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. అమ్మకము పూర్తి అగువరకు దరిమిలా రోజులలోకూడా అదే వేళలలో వేలం జరుగును. అమ్మకానికివున్న సరకులు: ఎలెక్ట్రిక్ మోటార్ స్టార్టర్లు, యింజక్షన్ మోటార్సు, ఎండ్ లెస్ - పాట్ బెలులు, కర్పూరము, చాపలు, బాల్ బేరింగులు, ప్లేయింగ్ కార్డ్సు, ఆరోమేటిక్ కెమికల్సు, కుట్టుయంత్రము, ఇన్‌సులేటింగ్ టేపులు, O వాల్టు బల్బులు, పేపర్ క్లిప్పులు, రేడియో, సిల్కు వస్త్రాలు, మాయింగ్—గమ్, రెఫ్రిజిరేటర్, యూనిట్స్. పూర్తి వివరములకు పాండిచ్చేరి కస్టమ్‌హౌసుకు తేది. 12-10-1959 పూర్వము వ్రాసుకోవలెను DA-473 (11).

త్రిశూలరంగం

బరువు ఎత్తే పోటీలలో మూడు కొత్త ప్రపంచ రికార్డులు

రష్యా, పోలెండ్ దేశీయుల ప్రతిభ

వార్సా, అక్టోబర్ 3: ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో లైట్ హెవీ వెయిట్ తరగతి నిర్ణయించబడ్డప్పుడు మూడు ప్రపంచ రికార్డులు సాధించబడ్డాయి.

సోవియట్ యూనియన్ వస్తాదు ఆర్. ప్లయూక్ ఫోల్డర్ 457.5 కిలోగ్రాముల (1008½ పౌన్లు) బరువును నెత్తి క్రిందటి సంవత్సరం టి. లోమాకిన్ స్థాపించిన 450.0 కిలోగ్రాముల (991¾ పౌన్లు) ప్రపంచ రికార్డును అధిగమించాడు. లోమాకిన్ గూడా రష్యా దేశీయుడే.

ప్లయూక్-ఫోల్డర్ తా నిదివరలో నెలకొల్పిన ప్రపంచ రికార్డు 138.5 కిలోగ్రాముల (305 పౌన్లు)ను అధిగమించి, అన్నీ రీతిలో ఇప్పుడు 141 కిలోగ్రాములు (310¾ పౌన్లు) బరువు నెత్తాడు. ఇంకా ఇతడు ఎత్తిన బరువులు: ప్రెస్ రీతిలో 146 కిలోగ్రాములు (319 పౌన్లు), జెర్క్ రీతిలో 172.5 కిలోగ్రాములు (380½ పౌను).

మూడవప్రపంచరికార్డును పోలెండ్ దేశీయుడు ఐ. పాలినస్కీ స్థాపించాడు. అమెరికా దేశస్థుడు జె. జార్జి నెలకొల్పిన 177 కిలోగ్రాముల (390½ పౌన్లు) రికార్డును త్రోసిపుచ్చి, జెర్క్ రీతిలో ఇతడు 178.5 కిలోగ్రాముల (393¾ పౌన్లు) బరువును ఎత్తాడు.

తూర్పుగోదావరి జిల్లా అమెచూర్ కుస్తీ పోటీలు

రాజమండ్రి, అక్టోబరు 5: తూర్పుగోదావరిజిల్లా అమెచూర్ కుస్తీపోటీలు ఈ నెల 18 వ తేదీన రాజమండ్రి లక్ష్మీ నారాయణపేటలోని ఆంధ్ర వ్యాయామ కళాశాల ఆవరణలో జరుగుతాయని ఈ కళాశాల మేనేజర్ వ్రాస్తున్నారు. ఇందు పాల్గొనగోరువారు బరువు, చిరునామాలతో సహా దరఖాస్తులను 17-10-59 లోగా శ్రీ మాదిరెడ్డి చెన్నకేశవరావు, లక్ష్మీనారాయణపేట, రాజమండ్రి చిరునామాకు పంపుకోవాలి. ఈపోటీలలో నెగ్గినవారు గుంటూరులో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర కుస్తీ పోటీలలో పాల్గొనుటకు అర్హులు కాగలరు.

అఖిల భారత స్త్రీల వాలీబాల్ జట్టు

కొలంబో, అక్టోబర్ 6: ఇప్పుడు సింహళంలో పర్యటిస్తున్న అఖిల భారతి స్త్రీల వాలీబాల్ జట్టు నేడు ప్రప్రథమంగా హాన్ సెల్లా సెంట్ జాన్స్ బాస్కెట్ కళాశాల జట్టును 3-1 గేములతో ఓడించింది.

న్యూ క్రికెట్ క్లబ్‌పై పట్టాభిపురం గెలుపు

గుంటూరు, అక్టోబరు 5: క్రిందటి ఆదివారంనాడు పోలీసు పేరేడ్ గ్రౌండ్సులో జరిగిన క్రికెట్ పోటీలో పట్టాభిపురం క్రికెట్ క్లబ్‌వారు 11 పరుగుల లీడాతో న్యూ క్రికెట్ క్లబ్ పై విజయం సాధించారు.

పట్టాభిపురం క్లబ్ సభ్యుడు స్టేట్ స్కూల్స్ కెప్టెన్ అయిన జి. కుమార్ సమర్థంగా బౌల్ చేసి తిమ జట్టు విజయంలోనికి తోడ్పడారు. న్యూ క్రికెట్ క్లబ్‌లో ఎం. కె. ఆర్. ప్రసాద్, వేణుగోపాల్ లు బాగాఆడారు.

స్కోరు: పట్టాభిపురం క్లబ్ 76 మాధవ పెద్దిశాస్త్రి 18, ఎం. కె. ఆర్. ప్రసాద్ 15 పరుగులకు 3 వికెట్లు, ఎం. సుబ్బారావు 18 పరుగులకు 2 వికెట్లు, వెంకట్రావు 27 పరుగులకు 2 వికెట్లు.

న్యూ క్రికెట్ క్లబ్ 65. ఎం. కె. ఆర్. ప్రసాద్ 28, వేణుగోపాల్ 22 పరుగులు చేశారు. జి. కుమార్ 31 పరుగులకు 7 వికెట్లు, ఎన్. పి. ఆర్. విటల్ 32 పరుగులకు 3 వికెట్లు నష్టపరిచారు.

స్వ. వి.

బీహార్ బొంబాయి జట్లు ఆంధ్రా జాతీయ ఫుట్ బాల్ పశ్చిమమండలం లీగ్

జంషెడ్ పూర్, అక్టోబరు 6: భారతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పశ్చిమమండలం లీగ్ తుది పోటీలో నుంచి మెక్సికోలాంటి ఆటగాళ్లున్న బొంబాయిజట్టు, బీహార్ జట్టుతో, డ్రా చేసుకోవలసి వచ్చింది. ఉభయులు చెరి ఒకగోలూ కొట్టారు.

బీహార్, ప్రథమార్థంలోనే గోలు కొట్టి, దాదాపు ఆటముగిసేవరకు పై చేయిగానే ఉండి. తీరా మరో రెండు నిముషాలకు ఉలపిస్తారనగా బొంబాయి డెఫ్ సైడ్ లెఫ్ట్ కేవదాశ్ గోలుచేసి తిజట్టును బీహార్‌తో సమ ఉజ్జీచేశారు.

మధ్యప్రదేశ్‌పై సర్వీసెస్ గెలుపు

జబల్‌పూర్, అక్టోబరు 6: జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ ఉత్తర మండలం లీగ్‌లో సర్వీసెస్ జట్టు, 4-0 గోలులతో మధ్యప్రదేశ్‌ను సులువుగా ఓడించింది.

సర్వీసెస్ ఆటగాడు పురాణ్ బహదూర్ ప్రథమార్థంలో పై రెండు గోలులు కొట్టాడు.

ఉద్యోగసాధక సలహా సంఘం

కార్మిక మంత్రి అధ్యక్షతనుఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 3: కార్మిక మంత్రి డి. సంజీవయ్య అధ్యక్షతన క్రింద రాష్ట్రప్రభుత్వం 20 మంది సభ్యులతో రాష్ట్ర ఉద్యోగ సలహా సంఘమును ఏర్పాటు చేశారు.

ఉద్యోగ సాధక కేంద్రాల నిర్వహణలో యజమానులు, కార్మిక సంస్థలు ప్రభుత్వ డిపార్టుమెంటులు సలహా సహకారాలను పంపాదించే నిమిత్తం సేవ్ వల్ ఎంప్లాయిమెంటు సర్వీసు డైరెక్టరు సిఫార్సునుననుసరించి ఏర్పాటైన ఈ సంఘంలో ఈ క్రిందివారు సభ్యులుగా వున్నారు.

పరిశ్రమలశాఖ డైరెక్టరు, సేవ్ వల్ ఎంప్లాయిమెంటు సర్వీసు అడిషనల్ డైరెక్టరు, ఆరోగ్యం స్థానికపాలనశాఖ కార్యదర్శి, మిల్లుయజమానుల సంఘం అధ్యక్షుడు, వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు, హైదరాబాద్ ఐ. యు. టి. యు. సి. అధ్యక్షుడు, హైదరాబాద్ ముజీదూర్ సంఘం అధ్యక్షుడు, పి. డబ్ల్యు. డి. చీఫ్ ఇంజనీరు (జనరల్)। విద్యాశాఖ డైరెక్టరు; హైదరాబాద్ తంతి తపాలా డిప్యూటీ డైరెక్టరు; ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యదర్శి; హైదరాబాద్ మునిసిపాలిటీ కమిషనరు, శాసనసభా సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ ఎస్. వారాయణప్ప, సైనిక, నావిక, వైమానికుల మండలి కార్యదర్శి; పునర్నిర్మాణ ఎంప్లాయిమెంట్ స్కీము అధ్యక్షురాలు శ్రీమతి శారదాదేవి, హైదరాబాద్ రీజియనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసరు; సేవ్ వల్ ఎంప్లాయిమెంట్ సర్వీసు డిప్యూటీ డైరెక్టరు (కార్యదర్శి).

అష్టావధానం

మద్రాస్, అక్టోబరు 7: రాజమహేంద్రవరం వాస్తవ్యులు భారతీ తీర్థ పండిత అష్టావధాని శ్రీ బులుసు వెంకట రామమూర్తిగారు 9 వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు వరదా ముత్తియప్పన్ నిధి (ట్రస్టీలు) 51వ వంతరు శ్రీ జలగం సుబ్రహ్మణ్యం గారి మేడపై 'అష్టావధానం' చేస్తారు. మద్రాసు విశ్వవిద్యాలయం ఆంధ్ర శాఖాధిపతి శ్రీ నిడదవోలు వెంకటరావు అధ్యక్షత వహిస్తారు.

ఆకాశవాణి

శుక్రవారం, అక్టోబరు 9

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ. 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 టి. వి. విశ్వనాథం 7-40 గాంధీదర్శ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 శైలజా మహాబలేశ్వర్ కర్. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 స్త్రీల కార్యక్రమం (హిందీ) 1-30 నాటిక (విజయవాడనుండి రిలే) 1-50 తె. వా. 2 బిలాలె 2-10 ఉ. వా. 2-20 బిలాలె. 2-30 వాతావరణసూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నాటిక (ఉర్దూ) 6-45 శైలజా మహాబలేశ్వర్ కర్ 7 తె. వా. 7-15 గాంధీదర్శ (ఉర్దూ) 7 30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే) 9 ఆం. వా. 9-15 ఉ వా. 9-30 కొమన్నమాస్టారు (దసరారూపకం) 9-45 గజానన రావు జోషీ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బిలె 8-45 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ బిలె 1 ఎస్. పంకజం 1-30 ఎ బిలె 2 టి. వి. విశ్వనాథం 2-30 వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ బిలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామ కార్యక్రమం 7-30 ఎ బిలె 9 ఆం. వా. 9-15 పదాశబ్దహ్మేంద్ర కీర్తనలు 9-30 ఎ బిలె 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7 తె. వా. 7-15 టి. వి. విశ్వనాథం (హైదరాబాద్ నుండి రిలే) 7-30 గాంధీదర్శ. 8 0 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1 లలిత సంగీతం 1-30 కర్పూర మంజరి 1-50 తె. వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 నామరిపేట కృష్ణన్ వాద్యవృందం (మద్రాస్ నుండి రిలే) 9 ఆం. వా. 9-15 రాగరసము-పూర్ణ చంద్రిక 9-40 దసరా రూపకం (హైదరాబాద్ నుండి రిలే) 9-45 సంగీత కచేరి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6 55 మంగళగానం 7 సుదిప్పాడిల్ గల్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తె. వా. 7-30 నామరిపేట కృష్ణన్: నాదస్వరం 9 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9 30 మధుర సంగీతం 9-45 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ బిలె, 7-00 తె. వా. 7-15 సౌందర్యలహరి: సంధ్యావందనం త్రినివాసరావు, 7-30 ఎ బిలె, 8-00 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 1-00 కదంబం, 1-30 ఆం. వా. 1.40 నాత్రి సంగీతం, 1-50 తె. వా. 2-00

పురపాలక సంఘాల ఎన్నిక ఫలితాలు

కాకినాడ పురపాలక సంఘం

కాకినాడ, అక్టోబరు 7: కాకినాడ పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు అందినంతవరకు ఇదివరకే ప్రకటించాము. ఇంకా కొన్ని వార్డుల ఫలితాలు కూడ ప్రచురిస్తున్నాము.

22వ వార్డు: ద్విసభ్య నియోజకవర్గం జనరల్ స్థానానికి - శ్రీ అడపాల వెంకటరావు.

రిజర్వుడ్ స్థానానికి-శ్రీ పి. నరసింహమూర్తి.

23 వ వార్డు: ద్విసభ్య నియోజకవర్గం: జనరల్ స్థానం-శ్రీ వలిశెట్టి వీరభద్రరావు. రిజర్వుడ్ స్థానం శ్రీ మంగళగిరి పోలమ్మ.

24 వ వార్డుకు శ్రీ తమిడిశెట్టి రామం.

25 వ వార్డుకు శ్రీ పొన్నమండ రామచంద్రరావు పోటీలేకుండా ఎన్నికైనారు.

26 వ వార్డు: శ్రీ దేవిశెట్టి చలపతిరావు.

27 వ వార్డు: ద్విసభ్య నియోజకవర్గం-జనరల్ స్థానం - శ్రీ అన్నవరపు సత్తిరాజు. రిజర్వుడ్ స్థానం-శ్రీమతి మామిడి పద్మమ్మ.

28 వ వార్డు: శ్రీ డి. కోదండపెరావు మొత్తం 86 మంది పత్యులు. పోటీ లేకుండా ముగ్గురు గెలిచారు. ఇప్పటి పురపాలక సంఘ సభ్యులలో మొత్తం 35 మంది ఈ ఎన్నికలో పోటీ చేశారు. 15 మంది మాత్రమే గెలిచారు.

దాదాపు పదిపదిహేను సంవత్సరాల పురపాలక సంఘ సభ్యులు గా కలుకుబడి సంపాదించిన శ్రీయుతులు బల్ల నారాయణస్వామి, మూరి నీడి అప్పారావు, డొంకా వెంకటరాజు, పంకాయల సత్తిరాజు ఆర్. నరసింహమూర్తిగారలు ఈ ఎన్నికలో ఓడి పోవడం గమనించవలసిన సంగతి.

శ్రీ పి. వి. కె. రావు ఏర్పాటుచేసి పీపుల్స్ ఫ్రంట్‌కు ఈ ఎన్నికల్లో 10 స్థానాలు లభించినవి. ఇంతవరకూ పురపాలక సంఘంలో వీరిదే సంఖ్యాబలం. కమ్యూనిస్టులు 6 స్థానాలకు పోటీ చేయగా 4 స్థానాలు లభించినవి.

కాకినాడ పురవాసుల గౌరవార్థం విందు

కాకినాడ, సెప్టెంబర్ 30: కాకినాడ ప్రస్తుత పురపాలక సంఘం పదవీకాలం నిన్న సాయంకాలంతో పూర్తి అయిన సందర్భంలో 5, 8 వార్డులలోని పిల్లలూ విద్యార్థులూ, పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు పేడా అప్పారావు, కిరుమూది అప్పారావుగారలు కలిసి అధ్యక్షుడు శ్రీ దంటు భాస్కరరావుకు విందు చేశారు. శాసన సభ్యుడు శ్రీ పల్లంరాజు, శ్రీయుతులు జి. వీరస్వామి, భీరవాన్, బాబూరావుగారలు ప్రసంగించారు. శ్రీ భాస్కరరావు సముచిత రీతిన కృతజ్ఞత చెప్పారు. స్వ. వి.

సాలూరు పురపాలకసంఘం

సాలూరు, అక్టోబర్ 4: సాలూరు పురపాలకసంఘానికి ఆయా వార్డుల నుంచి ఈ కిందివారు ఎన్నికైనారు:

1 వ వార్డు: శ్రీ చి. ఆదినారాయణ.

2 వ వార్డు: షెడ్యూల్డ్ తెగగతుల స్థానం—శ్రీ అప్పన్న అనే ఉపాధ్యాయ. జనరల్ స్థానం—శ్రీ టి. చిన్నయ్య.

3 వ వార్డు: శ్రీ పి. లచ్చయ్య.

4 వ వార్డు శ్రీ లక్ష్మీనరసింహ పట్టాభిరాజు.

5 వ వార్డు: శ్రీ సి. హెచ్. వేణుగోపాలం.

7 వ వార్డు: మహిళలస్థానం—అన్నే జయలక్ష్మి.

జనరల్ స్థానం—శ్రీ మానిపెట్టి వెంకటనారాయణదొర.

8 వ వార్డు: మహిళ స్థానం—పసుపులేటి పెరమ్మ.

జనరల్ స్థానం—శ్రీ తిరుపతి తిరవారెడ్డి.

10 వ వార్డు: శ్రీ నూకల నరసింహమూర్తి

11 వ వార్డు: షెడ్యూల్డ్ తెగగతుల స్థానం—శ్రీ వై. రామస్వామి.

జనరల్ స్థానం-శ్రీ జి. నాగభూషణరావు.

18 వ వార్డు: శ్రీ అల్లు యెరుకునాయుడు.

14 వ వార్డు: శ్రీ కోలా సన్యాసిరావు.

15 వ వార్డు: శ్రీ జి. అప్పలస్వామి.

16 వ వార్డు: శ్రీ జి. చిన్నప్పడు.

భీమునిపట్టణం

భీమునిపట్టణం, అక్టోబరు 8: భీమునిపట్టణం పురపాలక సంఘానికి ఈ దిగువ అభ్యర్థులు ఎన్నికైనారు:

1 వ వార్డు:-శ్రీయుతులు జగ్గరావు, 4 వ వార్డు:- ఎమ్. నారాయణరావు, 5 వ వార్డు:- వి. అప్పలరాజు, 6 వ వార్డు:- జనరల్ స్థానం రాయపురెడ్డి అప్పారావు (ఇప్పటి ఉపాధ్యక్షుడు). మహిళల స్థానానికి:- శ్రీమతి ఎస్. లక్ష్మీనరసమ్మ, 7 వ వార్డు:- కె. పామ్యూల్, 8 వ వార్డు:- పూర్ణి వెంకటరావు, 9 వ వార్డు:- దాసు సత్యనారాయణ, 10 వ వార్డు:- చిలకా వెంకటేశ్వరరావు, 11 వ వార్డు:- ఎమ్. వి. వి. శ్రీనివాసమూర్తి. 2, 3, 12, 13, 14 వార్డులలో పోటీలేదు. షెడ్యూల్డ్ తెగగతుల రిజర్వు స్థానాలకుకూడా పోటీ లేకుండానే ఎన్నికలు జరిగినవి. మొత్తం మీద ఈయేడు ఎన్నికలలో పోటీ ఇలా ముమ్మరంగా జరిగింది ప్రస్తుత పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ కె. సూర్యనారాయణ నాయుడు నిర్గమానికి 11 స్థానాలు. లభించినవి మొత్తం 16 స్థానాలు. ఇప్పటి పురపాలక సంఘ సభ్యులు 16 మందిలో 13 మంగా ఈ ఎన్నికలో కూడా పోటీచేసి గెలిచారు.

భీమవరం

భీమవరం, అక్టోబరు 1: భీమవరం పురపాలక సంఘం అధ్యక్ష పదవిని నరసాపురం డివిజన్ అసిస్టెంట్ కలెక్టరు శ్రీ ఎస్. కె. మధుసూదనరావు స్వీకరించారు. కొత్త అధ్యక్షుని ఎన్నిక ఈనెల 14 వ తేదీన జరుగుతుంది. అంతవరకూ అసిస్టెంట్ కలక్టరే అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. (స్వ. వి)

మండపేట

1 వ వార్డు:- గండి పనసరామన్న (జనరల్) కమ్యూనిస్టు, పాలపర్తి ఇంగారమ్మ (స్త్రీరిజర్వుడు) 6 వ వార్డు:- పుట్టా వెంకటాజు (స్వతంత్ర) 8 వ వార్డు:- కుక్కల పానకాలు (కమ్యూనిష్) 9 వ వార్డు:- రిమ్మలపూడి వెంకటాజు అనే కొండయ్య (స్వతంత్ర) 10 వ వార్డు:- వాళ్లించిన సుబ్రహ్మణ్యం (స్వతంత్ర) 13 వ వార్డు:- బూపాల పీరాజు (కమ్యూనిస్టు) 14 వ వార్డు:- గొమాడ అప్పస్వామి (కమ్యూనిస్టు) మొత్తము 16 సీట్లలోను 7 మంగా కమ్యూనిస్టులు, తొమ్మండుగురు (9) స్వతంత్రులు.

గుంటకల్లు

గుంటకల్లు, అక్టోబరు 3: గుంటకల్లు పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు ఈ కింది విధంగా ఉన్నవి.

3 వ వార్డు జనరల్ స్థానానికి జబాబీ మస్తాన్ సాహెబ్, మహిళల స్థానానికి శ్రీమతి సజానబీ పోటీలేకుండా ఎన్నికైనారు.

5 వ వార్డు జనరల్ స్థానానికి శ్రీ భూమన్న పోటీలేకుండా ఎన్నికైనారు. 11 వ వార్డు జనరల్ స్థానానికి శ్రీ ఎమ్. శివారెడ్డి పోటీ లేకుండా ఎన్నికైనారు. పోటీ జరిగిన స్థానాల ఫలితాలు:

1 వ వార్డు జనరల్ స్థానం: చెన్నా వీరయ్య మహిళల స్థానం:- శ్రీమతి మేరీనా జిలాండ్. వారిరిద్దరూ పోటీ చేసిన అభ్యర్థులు శ్రీ డి. లక్ష్మీనారాయణ, శ్రీ మురుగేశన్. శ్రీమతి పుల్లమ్మ శ్రీమతి మునెమ్మ.

2 వ వార్డు:- శ్రీ పి. హెచ్, పంపన్న.

4 వ వార్డు:- జనరల్ స్థానం:- శ్రీ యల్లోజీరావు. రిజర్వుడ్ స్థానం: శ్రీ చిన్నన్న.

6 వ వార్డు:- జనరల్ స్థానం శ్రీ ఎస్. జాఫరీ సాహెబ్.

7 వ వార్డు:- మహమ్మద్ దావూదీ సాహెబ్.

8 వ వార్డు:- శ్రీ ఆర్. లక్ష్మీకాంతం.

9 వ వార్డు:- శ్రీ ఆర్. రామచంద్రగౌడ్.

10 వ వార్డు-శ్రీ గోవిందులు.

12 వ వార్డు-శ్రీ పి. రమణారావు.

13 వ వార్డు:- శ్రీ ఎ. ఆర్. మహదేవప్ప.

14 వ వార్డు:- శ్రీ ఎన్. ఎమ్. నాగహనుమేశయ్య.

15 వ వార్డు జనరల్ స్థానం:- షెక్ బాషాసాహెబ్.

రిజర్వుడ్ స్థానం:- ఫకూరుద్దీన్ సాహెబ్.

16 వ వార్డు:- శ్రీ తిమ్మారెడ్డి.

17 వ వార్డు-శ్రీ బాలవాగిరెడ్డి.

18 వ వార్డు: శ్రీ సుందరకళ్ళగడ్డి

19 వ వార్డు:- జనరల్ స్థానం: శ్రీ ఎన్. లక్ష్మణన్న రిజర్వుడ్ స్థానం: శ్రీ వై. హనుమంతప్ప.

భీమవరం

భీమవరం, అక్టోబరు 8: భీమవరం పురపాలక సంఘం ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులలో కొందరి పేర్లు ఇదివరకే ప్రకటించాము. 11 వ వార్డు నుంచీ మిగతా వార్డులకు ఎన్నికైన వారి పేర్లు కూడ ప్రచురిస్తున్నాము:

11 వ వార్డు:-జనరల్ స్థానానికి శ్రీ సుంకర వీరస్వామి వోట్ల వివరాలు: వేసిన మొత్తంవోట్లు-2216

శ్రీ సుంకర వీరాస్వామి-767

శ్రీ బి. అప్పారావు-472 రిజర్వుడ్ స్థానం.

శ్రీ డి. మహంకాళి-504

శ్రీ సి. హెచ్. తాతారావు-869

శ్రీ బి. నాగన్న-26

శ్రీ జి. వెంకన్న-86

శ్రీ తాతారావు-42

శ్రీ మహంకాళి గెలిచారు. చివరి ముగ్గురూ ధరావతు కోల్పోయినారు.

12 వ వార్డు: శ్రీ పతిరాజు సత్యనారాయణరాజు (456 వోట్లు) వారితో పోటీ చేసిన శ్రీ కొయ్యని దండ్రారావుకు 70 వోట్లు శ్రీ కె. రాములుకు 57 వోటు వచ్చినవి. శ్రీ కె. రాములు ధరావతి కోల్పోయినారు.

13 వ వార్డు-మహమ్మద్ మహబూబ్ అలీ గెలిచారు.

పోలైన మొత్తంవోట్లు-586

మహమ్మద్ మహబూబ్ 25 వోట్లు వచ్చినవి - ధరావతు పోయింది.

15 వ వార్డు: జనరల్ స్థానం: శ్రీ బి. గోపాలకృష్ణమూర్తి గెలిచారు. (784 వోట్లు) వారితో పోటీచేసిన శ్రీ సి. ఎమ్. బాషాకు 57 వోట్లు వచ్చినవి. ధరావతు పోయింది. మహిళల స్థానానికి 667 వోట్లతో శ్రీమతి జి. పాపమ్మ గెలిచారు. వారితో పోటీ చేసిన కె. మేరీమోసెస్‌కు 525 వోట్లూ, జి. సుశీలకు 440 వోట్లూ వచ్చినవి.

17 వ వార్డు: జనరల్ స్థానానికి శ్రీ సి. హెచ్. మోషయ్య, రిజర్వుడ్ స్థానానికి శ్రీ కె. జేవిడ్ ఎన్నికైనారు.

18 వ వార్డు: శ్రీ బి. అప్పారావు

బందరు ఎన్నికల దరఖాస్తు

బందరు, అక్టోబరు 3: ఎనిమిదవ వార్డులో తినకు పడాలసిన వోట్లు శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు వోట్ల పెట్టెలో ఉన్నవనే ఆరోపణపై శ్రీ నరసింహారావు పురపాలక సంఘ సభ్యుడుగా గెలిచిన ఎన్నిక క్రమం కాదని ప్రకటించవలసినదిగా కృష్ణాజిల్లా జడ్జి కోర్టులో శ్రీ కుందేటి సుబ్బారావు ఎన్నికల దరఖాస్తు పెటారు.

పురపాలక సంఘం అధ్యక్షుని ఎన్నిక ఈ నెల 14 వ తేదీన జరగవలసి ఉన్నది. వోట్లు లెక్కింపు జరిగేప్పుడు శ్రీ సుబ్బారావు ఈ ఆక్షేపణ చెప్పనే చెప్పలేదని అధ్యక్షుపదవికి తిను పోటీ చెయ్యడానికి విలులేకుండా అవరోధం కలిగించటమే ఈ దరఖాస్తు ఉద్దేశమని శ్రీ నరసింహారావు మా విలేకరితో అన్నారు. నిన్న మొన్నటిదాకా శ్రీ నరసింహారావు పురపాలక సంఘం అధ్యక్షుడనీ, ఈ ఎన్నికలోకూడా వారు గెలిచారనీ పాఠకులకు తెలిసినదే. (స్వ. వి.)

న్యూఢిల్లీలో క్రిందటి గురువారంనాడు జరిగిన అంతర్జాతీయ బాల చిత్రకళాపోటీలో గెలుపొందిన సమాజవికాస కేంద్రం బాలురు ప్రధాని నెహ్రూను కలుసుకొని వారిది పెనలు పొందారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తిగారిని కూడా చిత్రంలో చూడవచ్చు.

న్యాయనిర్వహణపట్ల ప్రభుత్వ వైఖరి

ఏలూరు వకీళ్ల ఆక్షేపణ

ఏలూరు, అక్టోబరు 4: న్యాయశాస్త్ర పరిజ్ఞానమూ అనుభవమూ అవసరమైన, న్యాయవిచారణకు సంబంధించిన వ్యవహార నిర్వహణను న్యాయశాఖ అధీనంలోంచి తప్పించి కార్యనిర్వహణశాఖకు సంబంధించిన అధికారులకు ఒప్పగించే వైఖరి ప్రభుత్వంలో అంతకంతకూ ఎక్కువవుతున్నందుకు ఏలూరు న్యాయవాదుల సంఘం గత గురువారం సమావేశంలో గట్టిగా ఆక్షేపణ తెలియజేసింది.

శ్రీ వారణాసి పద్మనాభం అధ్యక్షత వహించారు.

పైన వివరించిన విధానం న్యాయ నిర్వహణకు అవరోధంగా ఉన్నదని తీర్మానంలో విశదంచేశారు. న్యాయశాఖను కార్యనిర్వహణ శాఖనుంచి విడదీయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

అభిప్రాయం దృష్ట్యా ప్రభుత్వం ప్రచురించిన 1959 వ సంవత్సరపు 17 వ నంబరు చిట్టుచట్టం అభివృద్ధి నిరోధకంగా ఉన్నదికనుక ఆ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఇంజి అడ్డల కంట్రోలు చటంలోని అడ్డలను అగుపులో ఉంచే అధికారాన్ని రెవెన్యూశాఖ ఉద్యోగులకు కాక జిల్లా మున్సిఫ్‌ల పరం చేయాలసినదిగానూ, అడ్డల లావాదేవీలకు సంబంధించిన తీర్పులపై పునర్విచారణ, అప్పీలు విచారణాధికారాల వంటి వాటిని ఇప్పటి మాదిరిగానే న్యాయశాఖ అధీనంలోనే ఉంచవలసినదిగానూ ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్ర కౌలుదారుల రక్షణ చట్టంలోని అధికారాలను జిల్లా మున్సిఫ్‌లకు ఒప్పజెప్పి, అప్పీలు విచారణాధికారం జిల్లా కోర్టులకు ఇవ్వవలసినదిగా కోరారు. (స్వ. వి.)

ప్రభుత్వ కృషితో పాటు పౌరుల చైతన్యం అవసరం

గుడివాడ సభలో గవర్నరు విజ్ఞప్తి

["ఆంధ్రపత్రిక" విలేకరి]

గుడివాడ, అక్టోబరు 6: ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు అమలుజరిపినా ప్రజలుకూడా తమ బాధ్యతలను గమనించి, చైతన్యవంతులై అవిరళ కృషి చేస్తేనేగానీ దేశంలో ఆర్థికస్థితిగతులు బాగుపడవని గంగావరంలో జరిగిన భోజనంలో గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నిన్న అన్నారు.

గవర్నరు శ్రీ సచార్‌కు గంగా మనూల్ యజమాని శ్రీ పర్వతనేని జగన్మోహనరావు స్వాగతం చెప్పారు. బాల వందన సంఘం సభ్యులు శ్రీకుమారి లక్ష్మి, సీత మహాలక్ష్మి ప్రార్థన చేశారు.

రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులను అవగాహన చేసుకోడమే తన పర్యటన ఉద్దేశమంటూ గవర్నరు శ్రీ సచార్ ఇట్లా చెప్పారు. "ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రకృతి సంపద పుష్కలంగా ఉన్నది. రాష్ట్రాభివృద్ధికి దానిని వినియోగించుకోవాలి. కృష్ణాజిల్లా ముఖ్యంగా గుడివాడ తాలూకా చాలా అభివృద్ధి చెందిన ప్రాంతం. చాలామంది వైతన్యవంతులున్నారు ఇక్కడ. మనం ఎంతో పురోగమించినా, ఆ మొదట అనుకున్న సాయికి ఆర్థిక స్థితిగతులు బాగుపడలేదు, అజ్ఞానమూ, దారిద్ర్యమూ దీనికి కారణాలు."

"పంచవర్ష ప్రణాళికలూ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలద్వారా ప్రజల స్థితిగతులను బాగా చెయ్యడానికి చేయ్యగలిగిన కృషి అంతా ప్రభుత్వం చేస్తూంది. వాగ్దానం సాగరం వంటివి ఇందుకు నిదర్శనము."

"ఎగువుల కర్మాగారాన్ని విస్తరించే పథకం కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రభుత్వ కృషితో పాటు పౌరులు కూడా తమ బాధ్యతలను అవగాహన చేసుకుని ఆర్థికాభివృద్ధి కృషిలో పాల్గొనడం అవసరం. ఏస్థితిలో ఉన్నా సరే-ఏ ఉద్యోగం చేస్తున్నా సరే సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిజాయితీగా అంకితభావంతో కృషి చెయ్యాలి. ఇందుకుపౌరులు వారవంతుగా కూడా కృషిలో పెట్టుకుని పనిచేయాలి."

"మనదేశంలో ప్రజాస్వామ్యం ఒక పరీక్షకు ఎదుర్కొంటున్నది. భారతదేశంలో ప్రజాస్వామ్యం విజయవంతి మవుతుందా లేదా అని ప్రపంచమంతా ఎదురుచూస్తోంది. ప్రజలు ఈ సవాలును ఎదుర్కొని ప్రజాస్వామ్యానికి విజయం చేకూర్చాలి:"

"కుటుంబ, సమాజంపట్ల వాటికి అవసరమైన అధిక ప్రాముఖ్యం ఇవ్వకుండా వోట్లను సక్రమంగా వినియోగించాలి. ఈ ప్రయోగంలో విజయం సాధించకపోతే దేశభవితవ్యమే అనిశ్చితంగా తయారు కావచ్చు. అభివృద్ధి కార్యక్రమాలలో మధికోత్సాహంతో పాల్గొనవలసినదిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను." గవర్నరు ప్రసంగాన్ని తెలుగులోకి కృష్ణాజిల్లా ప్రచార శాఖ ఉద్యోగి శ్రీ కె. వి. భాస్కరరావు అనువదించారు.

బెల్లంపై అప్పకం పన్ను తగదు

పశ్చిమ గోదావరిజిల్లా ఉత్పత్తిదార్ల సంఘం విజ్ఞప్తి

తణుకు, అక్టోబర్ 4: బెల్లం ఉత్పత్తిదారులు అప్పకం పన్ను కట్టించాలని నిర్బంధం చేయడం అన్యాయమని పశ్చిమ గోదావరిజిల్లా బెల్లం ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీయుతులు పత్తి వేమ రెడ్డి, వి. వి. ఎస్. శిర్రగూరలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉత్పత్తిదారులు పద్దతి ప్రకారం అప్పకం పన్ను వసూలు చెయ్యడం ప్రభుత్వం లోగడ హామీ ఇచ్చిందనీ, ఇప్పుడు కొత్త ఉత్పత్తిదారులు పన్ను చెల్లించాలి, లేకపోతే జప్తు చేయించవలసినదిగా ఉత్తర్వులు జారీచేయడం అసమంజసమనీ ప్రకటనలో ఉన్నది.

హిందూపురంలో శాంతిసంఘం

ఉద్రిక్త పరిస్థితి సర్దుబాటు

హిందూపురం, అక్టోబరు 5: 16వ వార్డునుంచి శ్రీ యం. వి. శివానందను పన్నికైనారు. వీరికి, వీరితో పోటీచేసిన మాజీ అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రావుకు సరి 620 వోట్లు రాగా లాటరీ పద్ధతిన చీట్లదీసి నిర్ణయం చేశారు.

ఎన్నికల సందర్భంలో రెండవ వార్డులో జరిగిన ఘర్షణవల్ల ఎన్నికవ ఉద్రిక్త పరిస్థితి ఇప్పుడు తొలగిపోయింది. అధికారులు ఇరుపక్షాలను సమావేశపరచి, ఒక రాజీ కుదిర్చారు. 15 మందితో ఒక శాంతి పరిరక్షణ సంఘం ఏర్పాటు చేశారు. 144 వ సెక్షన్ ఉల్లంఘించినందుకు 10 మందికి జ్యుడీషియల్ కస్టడీ విధించారు. పోలీసులు తిరుగుతున్నారు. జిల్లాలో పరిస్థితి సాధారణంగా ఉన్నది.

1959 హైదరాబాదు ప్రభుత్వం ఋణం

అక్టోబరు 16 వ తేదీన తిరిగి చెల్లింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 4: పూర్వపు హైదరాబాదు ప్రభుత్వం (మహమ్మదీయ పరిపాలించిన నిజాం ప్రభుత్వం) నాటికి 2½-వంతుల వడ్డీ చొప్పున హోల్డరు పాయలలో 1364769 యం ఫ్ 195 వ సంవత్సరంలో తిరిగి చెల్లించే గడువుతో 1954లో జారీచేసిన ఋణంలో మిగిలిన మొత్తం 1959 అక్టోబరు 16 వ తేదీన తిరిగి యిచ్చివేసి బడుగలదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాలూకు ఆర్థిక వ్యవహారాల శాఖ గెజెట్ పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో యింకా యిలా వుంది: మాజీ హైదరాబాదు ప్రభుత్వం ఆర్థికశాఖ 1944 సెప్టెంబరు 10 వ చేసిన ప్రకటన నెం. 28 లోని నిబంధనల మేరకు ఆ ఋణం జారీచేసబడింది. 1959 అక్టోబరు 26 వ తేదీ నుంచీ ఆ ఋణంపై ఎటి వడ్డీ యివ్వబడదు. గడువు తేదీ లోగా ఋణం మొత్తాన్ని పూర్తిగా చెల్లించి వేయడానికి వీలుగా ఆ ఋణం తాలూకు కూపన్ కూపన్‌లీటీలు గలవారు 1958 అక్టోబరు 7 వ తేదీనుంచీ పబ్లిక్ డెబ్ట్ ఆఫీసులో గాని, ట్రెజరీలో గాని హైదరాబాదు స్టేట్ బ్యాంకు బ్రాంచీలో గాని దాఖలు చేయవచ్చును. ఆ విధంగా దాఖలైన కూపన్ కూపన్‌లీటీలను వడ్డీ చెల్లింపుకు గాను సమీకరించుకుంటారు. ఆ ఋణం తాలూకు మిగిలిన మొత్తాన్ని పాంగల విధానం పూర్తి వివరాలను తెలుసుకోవచ్చిన వారాలు పై కొనుగోలుదారులు కోరినవారు దరఖాస్తులు పంపవచ్చును.

1959 అక్టోబరు 16 వ తేదీ కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించిన 1959 అక్టోబరు 15 వ తేదీకి ఆ ఋణ మొత్తం తిరిగి యిచ్చి వెయ్యబడును.

విజయవాడ గాంధి జయంతి

విజయవాడ, అక్టోబరు 3: నిన్న ఉదయం కొత్తపేటలో కాశీనాథ సభ్యుడు శ్రీ మరుపిల్లి చిట్టి అధ్యక్షతను గాంధీ జయంతి ఉత్సవం జరిగింది. శ్రీ కళ్ళి వెంకటేశ్వరరావు జండా ఎగురవేశారు. సాయంకాలం సభలో శ్రీయుతులు సుందరకవికారావు, పరిపూర్ణ కొటేశ్వరరావు, ఇవటూరి కోటేశ్వరరావు ప్రభృతులు మాట్లాడారు. రాత్రి "ఆదిత" నాటకం ప్రదర్శన జరిగింది.

ఆంధ్రరత్న భవనంలో ఖాదీకమిషన్ కార్యకర్తలు జరిపిన ఉత్సవంలో శ్రీ జుబంటి లక్ష్మీనరసింహం జండా వందనం చేశారు. మధ్యాహ్నం సూర్యయజ్ఞం, సాయంకాలం శ్రీ వందనం సంగరాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగాయి. చిలంటివి ప్రయాగ కుమారి వృత్తిగా చేసింది.

పట్టింగ సమావేశ సంఘం ఆధ్వర్యంలో గాంధీ విలాస్‌లో సూత్రయజ్ఞం జరిగింది. అవంతిరం జరిగిన సభలో శ్రీ ఉప్పటూరి వెంకటకృష్ణమాచార్యులు మాట్లాడారు. శ్రీ జిల్లేపల్లి భాస్కరరావు వందనసమర్పణ చేశారు.

మేజర్ పంచాయతీ ఎన్నికలు

వివిధ గ్రామాల పంచాయతీ సంఘాలకు సభ్యులు ఎన్నికయ్యారు.

పెనుగొండ

ఉపాధ్యక్షుడు: —శ్రీ జె. రంగనాయకులు.

కావూరు

శ్రీయుతులు టి. వెంకట రత్నం, ఎన్. రామ మోహనరావు. ఎన్. భీమశంకరరావు, జి. శివయ్య, డి కోటయ్య, ఎన్. సత్యనారాయణ, పి. సుబ్బారెడ్డి, సి. యల్లమందా రెడ్డి.

నిడుబ్రోలు

శ్రీమతి ఎన్. పంపూర్ణం.

పొన్నూరు

శ్రీమతి సి బుల్లెమ్మ.

నందిగామ

అధ్యక్షుడు—డా॥ ఎస్. సుబ్బారావు; ఉపాధ్యక్షుడు-శ్రీ కె. చిన్నమల్లయ్య.

పలాసా

అధ్యక్షుడు—శ్రీ జి. చంద్రయ్య నాయుడు.

కేశనకుర

శ్రీయుతులు బి. సూరప రాజు, జి. రామరాజు, పి. సత్యనారాయణరాజు, బి. ఒంగిరాజు, ఎం. సూర్యనారాయణ. జి. పెంటయ్య, కె. సత్యం, ఎం. సూరిన్న, వి. సుబ్బారావు.

పొందూరు

అధ్యక్షుడు—శ్రీ పి. సూర్యం.

పెదకాకాని

శ్రీయుతులు వి. గంగాధరరావు (అధ్యక్షుడు) బి. రంగారావు, డి. వరపయ్య పి. ముసలయ్య, కె. పాంబయ్య ఎ. రాజగోపాలం, ఎం. నాగేంద్రం. జి. వెంకయ్య, వి. వెంకటసుబ్బయ్య, శ్రీమతి ఎ. రామలక్ష్మి.

మానేపల్లి

శ్రీయుతులు జి. వీరభద్రరావు (అధ్యక్షుడు) సి. వీరాంజనేయయ్య, ఎన్. రామమూర్తి, వి. సూర్యనారాయణ మూర్తి, బి. శ్రీరాములు, పి. సూర్యనారాయణశర్మ, బి. శ్రీనివాసరావు, వి. చిరువెంకటరత్నం, జి. తాతయ్య అనే సత్తయ్య, శ్రీమతి బి. అచ్చమాంబ.

ఆకివీడు

ఉపాధ్యక్షుడు-జనాబ్ మహమ్మద్ రుహుల్లా సాహెబ్.

కలిసిపూడి

అధ్యక్షుడు-శ్రీ డి. పేరయ్య సభ్యులు శ్రీమతి ఎం. వెంకట సుబ్బమ్మ.

గుమ్మలూరు

అధ్యక్షుడు-శ్రీ ఎం. శేషగిరిరావు; సభ్యులు-శ్రీమతి ఎస్. పాపాయమ్మ.

చెరుకువాడ

అధ్యక్షుడు-శ్రీ ఎం.వెంకటరత్నం, సభ్యులు-శ్రీమతి జె. నాగమ్మ.

కుప్పనపూడి

అధ్యక్షుడు-శ్రీ కె. గజపతి రావు.

కోళ్లపర్రు

అధ్యక్షుడు-శ్రీ డి. సుబ్బరాజు.

మంగళగిరి

అధ్యక్షుడు-శ్రీ ఆర్. కోటేశ్వరరావు.

పెడన

శ్రీయుతులు కె. మాదయ్య, ఎన్. సీతారామయ్య, కె. వెంకట సుబ్బారావునాయుడు, వి. శివదిలింగం కె. పిచ్చయ్య, జె. బసవరాజు, పి. నాగేశ్వరరావు, మహమ్మద్ హుస్సేన్ అలీ జానీసాహెబ్, ఎం. చిన వీరయ్య, మహమ్మదీ ఇబ్రహీంసాహెబ్ కె. పైడయ్య, జె. సుబ్బారావు, పి. సుబ్రహ్మణ్యం, వై. కూలాపాటి శ్రీమతి పి. కనకదుర్గ.

పెంటపాడు

శ్రీయుతులు డి. అప్పారావు, ఎన్. చిన గోపిరెడ్డి. వి. పల్లారెడ్డి, బి. కన్నయ్య, బి.గోపాలరావు.

తణుకు

అధ్యక్షుడు - శ్రీ ముళ్లపూడి మారి చంద్రప్రసాద్.

కొప్పూరు

శ్రీయుతులు సి. ఎల్. వి. రమణారావు అధ్యక్షుడు, జి. విజ్ఞాన ఉపాధ్యక్షుడు, కె. కృష్ణారావు, బి. వీరరాఘవులు, ఎం. వీరభద్రరావు, వి. మునెయ్య, ఎం. వెంకటరమణ, ఎల్. వెంకటచలం, బి. సత్యనారాయణ, కె. వెంకటరామారావు. పి. వెంకటసుబ్బారావు, బి. వెంకటరత్నం, కె. నరసింహమూర్తి, డి. సూర్యనారాయణ. శ్రీమతి బి. లక్ష్మీనరసమ్మ.

శ్రీయుతులు సుందర కవికారావు, పరిపూర్ణ కొటేశ్వరరావు, ఇవటూరి కోటేశ్వరరావు ప్రభృతులు మాట్లాడారు. రాత్రి "ఆదిత" నాటకం ప్రదర్శన జరిగింది.



PUJA CONCESSION
ALSO A WATCH FREE
On order for three Watches
21 Jewels WATERPROOF SHOCK PROOF Centre Second Radium dial Wrist Watches Each guaranteed 5 yrs.
NO.1 WRIST WATCH
21 JEWELS WATERPROOF CHROME 60/-
21 JEWELS ROLD GOLD 65/-
NO.2 WRIST WATCH
21 JEWELS WATERPROOF CHROME 65/-
21 JEWELS ROLD GOLD 70/-
PIONEER WATCH CO.
PO. BOX NO. 11428, CALCUTTA

PLEASING PERFUMES OF TOP QUALITY FOR THE FESTIVALS
★ FANCY FLOWER ★ NINE FLOWERS ★ GULE SHABBO
★ OTTO MASTANA ★ BHARAT MILAN ★ KHUS INDIA
P.M. RATHOD & CO., PVT. LTD.
RATLAM (M.P.)

మూడు రాజకోటలోగాని మరెక్కడాగాని బ్రాంచీలు లేవు.

శీఘ్రతరముగా...
సురక్షితంగా...
గుణపరచునది!
మూలవ్యాధి
రక్తస్రావ
గుదద్వారంలో వ్రణములకు
హెడెంజా
అన్నిచోట్లా దొరకును
Hadensa
for piles, hemorrhoidal complaints, pruritus, proctitis and tenesmus, thagades, fissures and oxyuris vermicularis.

తనవర్తయొక్క దుస్తుల ఎన్నికలో సహకరించు
నామెయే తెలివైన భార్య

తనవర్త చక్కని దుస్తులను ధరించుట ఎంత ముఖ్యమో తెలివైన దార్కకు తెలియును. ఆమె ఇంగితజ్ఞానము, మమత, అందరికీ శ్రేయస్సైన స్టైలింగ్‌ను ఎన్నుటకు ఆమెను పురికొల్పును — అనమాన శ్రేయస్సైన న్యూ షర్రాక్ పాప్లిన్‌లు

న్యూ షర్రాక్ పాప్లిన్‌లు
శెల్లవి, రంగులవి, చారలవి
ప్లాటినమ్ టచ్
సిల్వర్ టచ్ • డస్టర్
మధుమంజ్ • కుంజలిన్
MAHALAL GROUP
JANSOR LTD.
బొంబాయి—మాంచెస్టరు, కోయంబటూరు, బాంగ్లూరు

గంటల పంచాంగం

వికారినామ సంవత్సరం ఆశ్వయుజ మాసం సప్తమి 1959 సం॥ అక్టోబరు 8 గురువారం రు॥ సప్తమి 22-50 మూల 19-21 వ్యాం 17-51 ల 19-21 కు రాత్ర్యం 4.29 ల కు॥ అష్టమి అక్టోబరు 9 శుక్రవారం కు॥ అష్టమి 21-1 పూర్వా 18-12 కే వర్జ్యం 6-0 కు వర్జ్యం రా॥ 1 58 ల 8-31 కు.

ఆంధ్రపత్రిక

ఒడుదుడుకుల మధ్యనుండి
పరవళ్ళు త్రొక్కుచూ తన మనుగడను కాపాడుకొని నవ్వుతూ
పరాయణము పరమధర పతముల తెల్లనే
(మహాభారతము

వికారినామసంవత్సరం ఆశ్వయుజమాసం॥ సప్తమి

గురువారం

కాఫీ తోటలు

కొన్ని వేల చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగిన ఆటవికప్రాంతం రాష్ట్రంలో వున్నప్పటికి దాని వల్ల మనం తగినంత ప్రయోజనం పొందడంలేదు. అక్కడ నివసించే కొండజాతిప్రజల ఆర్థిక స్థితిగతులు యథాప్రకారమే వుంటున్నవి; మన్యప్రాంతాల అభివృద్ధి ద్వారా అదనపు ఆదాయార్జనకు అనేక అవకాశాలు వున్నప్పటికీ ప్రభుత్వం ఆ విషయమై అంతగా పట్టించుకోవడంలేదు. క్రమబద్ధమైన పద్ధతిలో ఈ మన్యప్రాంతాలను సర్వవిధాలా అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా వున్నది.

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలైన అరకులోయ, చింతపల్లి, రంపచోడవరం మొదలైనచోట్ల కాఫీతోటల పెంపకానికి దివ్యంగా ఉపయోగపడే రెండు మూడులక్షల ఎకరాల భూమి వున్నట్లు కాఫీ బోర్డు అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తెలియజేశారు. కాఫీతోటల పెంపకం చాలా లాభసాటి వ్యవహారం. విదేశీ ద్రవ్యార్జనకు సైతం సహాయపడే పంట. ప్రస్తుతం దేశం మొత్తంమీద ఈ తోటలపెంపకం దక్షిణాది రాష్ట్రాలైన మద్రాసు, మైసూరు, కేరళలలో మాత్రమే రెండు లక్షల ఎకరాలకు పరిమితమై సాగుతున్నది. ఇందులో మైసూరుది అగ్రస్థానం. మొత్తం పంటలో నూటికి 70వంతులు అక్కడే పండుతున్నది. ఈ మూడు రాష్ట్రాలలోనూ కలసి 40 వేల టన్నులకాఫీగింజలుపండుతున్నవని, ఎగుమతికై ఉపయోగించే ప్రతి పథ్నాలుగు వేల టన్నుల మీదా దాదాపు ఏడు కోట్ల రూపాయల వరకు విదేశీ ద్రవ్యం ఆర్జిస్తున్నారని కాఫీ బోర్డు అధ్యక్షుడు తెలియజేస్తున్నారంటే కాఫీపంట ఎంత లాభదాయకమైనదో ఊహించవచ్చు.

తెలుగు జిల్లాలలోని మన్యప్రాంతాలు కాఫీతోటల పెంపకానికి అనువైనవనేవిషయం కొత్తదికాదు; దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం ఏజెన్సీ ప్రాంతం కమిషనర్‌గా పనిచేసిన ఎల్. టి. హారిస్ అనే ఆంగ్లేయుడు ఒకనివేదికలో "వరి, రాగి, కాఫీ, పండ్లతోటలు, నూనెగింజలు పండించడానికి వీలైనభూమి ఏజెన్సీ ప్రాంతాలలో పేలకొద్దీ చదరపుమైళ్ళు వున్నది. దీనికి కావలసిన వర్షాధారం, ప్రవాహజలాలు పుష్కలంగా వున్నవి," అని వ్రాసినమాటలు గమనార్హమైనవి. అయితే, ఈ మన్యపు ప్రాంతమంతా మలేరియాపీడితమై ఉన్నదనీ ముందుగా ఈ వ్యాధిని నిర్మూలనకు గట్టి చర్యలు అమలు జరగాలనీ కూడా ఆయన స్పష్టపరిచారు.

అక్కడ నల్లకాపళ్ళనాడు పరిస్థితి ఏ విధంగా వున్నదో ఇప్పుడూ అదేవిధంగా వున్నది. కాఫీతోటలు సాగుకు లాయకీగా భూమిని మార్చడానికి ముందు మలేరియా నిర్మూలనం జరగాలి; ఇందువల్ల తోటల పెంపకానికి అనువైన పరిస్థితులు సృష్టించడంతోపాటు స్థానిక నివాసులైన గిరిజనులను ఉద్ధరించినట్లు కూడా అవుతుంది.

రాష్ట్ర వ్యవసాయమంత్రి అరకు లోయలో కొన్నిచోట్ల కుంకుమపువ్వు పండించడానికి వీలున్నదనీ, దాన్ని ప్రయోగాత్మకంగా ప్రయత్నించి చూడదలిచామనీ ఇదివరలో అన్నారు. ఆ ప్రయోగం విషయం ఏమైందో తెలియదు. పరిస్థితులు బహుశా అంతా అనుకూలమైనవిగా వుండి వుండకపోవచ్చు. ఇప్పుడు "కాఫీబోర్డు అధ్యక్షుడు చేస్తున్న ప్రతిపాదన పూర్తిగా ఆచరణ సాధ్యమైనదనే విశ్వసిస్తున్నాము. ఆదాయాభివృద్ధికి దోహదమిచ్చే కాఫీతోటల పెంపకం విషయం రాష్ట్రప్రభుత్వం శ్రద్ధగా త్వరలో పరిశీలించి తగిన కార్యాచరణ విధానాన్ని నిర్ణయిస్తుందని ఆశిస్తున్నాము.

రోడ్డురవాణా వ్యవస్థ

మసానిసంఘసిఫార్సు ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 6: రోడ్డురవాణా, రోడ్డు నిర్మాణాలమధ్య సన్నిహిత సామరస్యాన్ని సాధించటానికి, దాని కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించటమే మంచిమార్గమంటూ మసానీ సంఘం చేసిన సిఫార్సులతో రాష్ట్రరవాణా కమీషనర్లు, కంట్రోలర్ల సమావేశం అంగీకరించింది. రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఈ సమావేశం నేడు ఆఖరైంది.

కేంద్రరవాణా, తంతితి పాలశాఖలో సహాయ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు. రవాణాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. యల్. గుప్తా అధ్యక్షతన సమావేశం, ఇంకా రవాణా పాలక వ్యవస్థలోనుంచి పెన్షనులు ఇచ్చే విభాగాలలోను అవసరమైన మార్పులు చేస్తూ సిఫార్సులు గూడా చేసింది.

రాష్ట్రాలలోని రవాణా పాలక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించటాన్ని గురించి మసానీ సంఘం సమర్పించిన నివేదికను సమీక్షించిన మీదట ఈ సిఫార్సులు చేయబడ్డాయి.

రోడ్డు రవాణా అభివృద్ధి తీవ్రమవసరమైన ఇంకా అనేక విషయాలను గూడా ఈ సమావేశం చర్చించింది.

రాష్ట్ర రవాణా వ్యవస్థలు నిర్మాణం

రాష్ట్ర రవాణా వ్యవస్థ నిర్మాణం పైనుసానీ సంఘం చేసిన సిఫార్సును, రవాణా కమీషనర్ల సమావేశం సూత్రప్రాయంగా ఆమోదించింది.

న్యాయ వ్యవహారాలలో అనుభవజ్ఞుడైన ఒక అధ్యక్షుడు మరో ఇద్దరు అధికారసభ్యులు, ఇద్దరు అధికారులు ఈ రాష్ట్ర వ్యవస్థలో ఉండాలని మసానీసంఘం సిఫార్సు చేసింది. ముఖ్యంగా అవసరమైనప్పుడు సభ్యత్వాన్ని ఏర్పరుచ పెంచవచ్చునని ఈ సమావేశం సూచించింది.

పరిపాలనకు సంబంధించిన సర్వకానికి మంచి అనుభవజ్ఞుడైన ఉద్యోగితో కూడిన ఏకసభ్య ప్రాంతీయ రవాణా వ్యవస్థ బాగా తగి ఉంటుందన్న సిఫార్సును గూడా రవాణా కమీషనర్లు కంట్రోలర్ల సమావేశం అంగీకరించింది.

అప్పీళ్ల అర్జీలను రాష్ట్ర రవాణా అప్పిలేట్ ట్రిబ్యునల్ విచారించాలని జిల్లా సెషన్స్ జడ్జీ హోదాను తగిన న్యాయాధికారిని ఈ ట్రిబ్యునల్‌కు వేయాలనీ మసానీ సంఘం సిఫార్సు చేసి ఉండగా కమీషనర్ల సమావేశం అందుకు సమతించింది.

ప్రతిరాష్ట్రంలోను ఏకసభ్యరవాణా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఒకదానిని ఏర్పాటుచేయటం అన్నివిధాలా బాగుంటుందని రాష్ట్రాలలో రవాణా సలహా సంఘాలను నియమించాలని మసానీ సంఘం చేసిన సిఫార్సులను రాష్ట్ర రవాణా కమీషనర్లు, కంట్రోలర్ల సమావేశం అంగీకరించింది.

తిరువేండం, అక్టోబరు 6: కర్నూల్ సమావేశం న్యూఢిల్లీలో అక్టోబర్ 27, 28 తేదీలలో జరుగుతుంది.

ఎప్పటికప్పుడు ధాన్యం ధరల నిర్ణయం

భువనగిరి పాలక సంఘం

అధ్యక్షునికి సంజాయిషీ తాఖీదు

హైదరాబాద్ అక్టోబరు 7: కొంతమంది సభ్యులు అవినీతితో వ్యవహరిస్తున్నంగున మునిసిపాలిటీని ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా ప్రభుత్వంవారు భువనగిరి మునిసిపాలిటీ అధ్యక్షునికి నోటీసు జారీ చేసినట్లు తెలుస్తున్నది.

అధికారుల అనుమతి లేకుండా మునిసిపాలిటీలోని ఒక రాజకీయ పక్షం ప్రభుత్వ భూములను పార్టీ సభ్యులకు నక్షలు చేసినట్లు చెప్తున్నారు.

భువనగిరి పౌరులు కొందరు ఇటీవల ఈ అక్రమాన్ని స్థానిక పాలనశాఖ మంత్రి దృష్టికి తీసుకొనిరాగా స్థానిక పాలనాశాఖ వారు ఒక ఉద్యోగిని పంపి ఈ విషయం గురించి విచారణ జరిపించారు. ఆ ఉద్యోగి నివేదికను పురస్కరించుకొని ప్రభుత్వం ఇప్పుడు భువనగిరి మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహమాన్‌ఖాన్‌కి ఈ నెలాఖరు సెలవుగా లోగా మునిసిపాలిటీని ఎందుకు రద్దు చేయరాదో చెప్పవలసిందిగా నోటీసు జారీ చేసినట్లు తెలుస్తున్నది. భువనగిరి మునిసిపాలిటీ కమ్యూనిస్టు పార్టీ అధీనంలో వుంది.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, అక్టోబరు 8: కృష్ణ ఆనకట్ట మీద ఇవ్వాళ ఉదయం 6 గంటలకు 11 అడుగుల నీరు ప్రవహిస్తోంది.

రైతులతో సలహా సంఘం ఏర్పాటు: శ్రీ పాటిల్ వెల్లడి

బెంగాల్ ఒరిస్సాలకు ప్రత్యేకంగా బియ్యం మండలం సృష్టి

కలకత్తా, అక్టోబరు 5: కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిచ్చట మాట్లాడుతూ దేశంలోని ఆహార పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వుండడానికి, రైతులకు, వాడకందారులకు కూడా తగిన ధరలను అప్పుడప్పుడూ సూచిస్తూ వుండడానికిగాను రైతుల ప్రతినిధులతో ఒక సంఘాన్ని శాశ్వతంగా నియమించాలనే ప్రతిపాదన ఆలోచనలో కలదని వెల్లడించారు.

భారత వాణిజ్యసంఘాలవారి ఉపసంఘంతో ఆహార సమస్యను గురించి శ్రీ పాటిల్ నేడు చర్చలు జరుపుతూ రైతులకు న్యాయమైన ధరలకు గ్యారంటీ వుండాలని గట్టిగా చెబుతూనే, అది వాడకందారులకు కూడా అందుబాటులో వుండేటట్లు చూడాలని అన్నారు.

శ్రీ పాటిల్ నేడు ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌ని, ఆహారమంత్రి శ్రీ పి. పి. సేన్‌ను కలుసుకొని రాష్ట్రంలోని ఆహార పరిస్థితినిగురించి చర్చించారు. ఆపిమ్మట భారత వాణిజ్యసంఘాల ఉపసంఘాన్ని కలుసుకొని, ఆహారసమస్యను కేంద్రం రాష్ట్రాల సమస్యగా కాక, జాతీయ సమస్యగా పరిగణిస్తున్నట్టు చెప్పారు. పశ్చిమబెంగాల్ ఆహార సమస్యను తమకాళ్ళు ప్రత్యేకంగా నిరంతరం పరిశీలిస్తున్నదని వివరించారు.

దేశం మొత్తంమీద బియ్యం ధరలను అదుపులో పెట్టడానికి, ఏ ప్రాంతంలో నైనా ఆహారధాన్యాల సరఫరాలేక చిక్కులు ఏర్పడినప్పుడు సహాయంగా వుండడానికిగాను 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలను బఫర్ నిల్వగా వుంచాలని భారతప్రభుత్వం ఉద్దేశిస్తున్నదనికూడా శ్రీ పాటిల్ ప్రకటించారు. దేశంలో సేకరించిన ధాన్యాలతో పాటు అవసరానికి అనుకు నేందుకునిల్వచేసుకులరని, ఆహారధాన్యాలసరఫరులో దేశం స్వయంపోషకమైనా ఈ నిల్వలు వుంటూవుండాలనికూడా చెప్పారు.

అమెరికా ప్రభుత్వం కూడా తన ధాన్యాలను భారతదేశంలో నిల్వచేయవచ్చునని, అవసరమైనప్పుడు వానిని భారతప్రభుత్వం ఖరీదు చేయవచ్చునని కూడా సూచించారు. ఇదికాక ఆస్ట్రేలియా, కెనడాలుకూడా తమ ఆహారధాన్యాలను భారతదేశానికి అమ్మజూపాలనే కుతూహలాన్ని ప్రకటిస్తున్నవన్నారు.

దేశంలోవచ్చేడాదిఇదివరకెన్నడూ లేనంతగా, దాదాపు 750 లక్షలటన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగలదని అంచనా వేస్తున్నారు. అయితే ఈ సంఖ్యను దేశంలో వచ్చిన వరదలు కారణంగా ఇంతగా ఆహారధాన్యాలఉత్పత్తి జరుగుతుందో లేదో చెప్పడం కష్టమని భావిస్తున్నారు. తృతీయప్రణాళిక చివరకు 11 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తికాగలదని అంచనా వేస్తున్నారు కాని, అప్పటికి దేశజనాభాకూడా పెరగగలదని దీన్ని గుర్తుంచుకోవాలని మంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

బెంగాల్, ఒరిస్సాలకు ఆహారమండలం ఏర్పాటు

పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో ఆహారధాన్యాలు స్వేచ్ఛగా రవాణా కొనసాగడానికిగాను, ఈ రెండు రాష్ట్రాలను చేర్చి ఉమ్మడి బియ్యపు మండలంగా త్వరలోనే ఏర్పాటుచేయగలమని మంత్రి శ్రీ పాటిల్ నేడిచ్చట వెల్లడించారు.

పశ్చిమబెంగాల్, ఒరిస్సారాష్ట్రాల ముఖ్యమంత్రులు డా॥ బి. సి. రాయ్ డా॥ హరేకృష్ణ మెహతాలతో చర్చలు జరిపినమీదట శ్రీ పాటిల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ఒరిస్సా-బెంగాల్ బియ్యపు మండలం, దక్షిణాది బియ్యపు మండలం సమాంతరాలలో పనిచేయగలదన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి అంబనా ప్రకాశం, ఆంధ్రప్రదేశ్‌లో అయిదు లక్షల టన్నుల మిగులు బియ్యంవున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి అంబనా ప్రకాశం ఆంధ్రప్రదేశ్‌లో బియ్యంకొరత పదిలక్షల టన్నులకు పైగా వుంది. ఈ రెండు రాష్ట్రాలలోను పండించే పంటలు సక్రమంగా లేక బియ్యం ఒకరికొకరికి చెందనివనక, దీనిని సమాజమైన ఆహారమండలంగానే భావించవచ్చునని, ఇది ఇక నెలరోజులలో ఏర్పాటు కాగలదని శ్రీ పాటిల్ వెల్లడించారు.

ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో బియ్యంధర కొంత హెచ్చుగాను, ఒరిస్సాలో బియ్యంధర కొంత తక్కువగానూవుంది. ఈ రెండురాష్ట్రాలమధ్య బియ్యంరవాణా స్వేచ్ఛగా జరిగినప్పుడు బెంగాల్‌లో ధరలు కొంత తగ్గవచ్చు. ఒరిస్సాలో ధరలు కొంత పెరగవచ్చు. ఆ విధంగా రెండురాష్ట్రాల ధరలలోను ప్రస్తుతం కొనసాగే వ్యత్యాసం తొలగిపోవచ్చునని, ఒరిస్సా రైతులకు నిట్టింపు అయినా ధరలుకూడా రాగలవని శ్రీ పాటిల్ అన్నారు.

అయితే ఇలా చేసి ఏర్పాటువల్ల రెండు రాష్ట్రాలలోని ఆహారపరిస్థితి చేయిదాటిపోకుండా చూడడానికి గాను ఒరిస్సాలో 75,000 టన్నులబియ్యం నిల్వచేస్తారు. అవసరమైనప్పుడు వానిని వడ్లు పండించని ప్రాంతాలలో సప్లయికి వినియోగించ గలరనికూడా శ్రీ పాటిల్ వెల్లడించారు.

శ్రీ పాటిల్ నేటిరాత్రి ఇక్కడనుంచి బయలుదేరి న్యూఢిల్లీ వెళ్లారు.

భారత దేశాభివృద్ధికి ప్రభుత్వరంగం ఆవశ్యకత

మొరార్జీ వివరణ: విదేశీయుల పెట్టుబడులకు మొప్పం లేదని హామీ

న్యూయార్క్, అక్టోబరు 6: "భారతదేశంలో అభివృద్ధి ప్రణాళికల ప్రారంభలక్ష్యం, ప్రజాస్వామికపు విలువలను కాపాడడం, పెంపొందజేయడంగావుంది. ఇందులో ప్రభుత్వం కీలకమైనపాత్ర నిర్వహించవలసివుంది. దానికి ప్రాధాన్యత కలదనికూడ మేము విశ్వసిస్తున్నాము" అని భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, అమెరికా దూర ప్రాచ్య వ్యవహారాల సంఘంలో నేడు ఉపన్యసిస్తూ చెప్పారు.

"దేశం అభివృద్ధికి అవసరమైన సాధనసంపత్తి పెంపొందజేయడంలో దేశీయ, విదేశీయ పారిశ్రామిక వర్గాలకు పూర్తి అవకాశాలు కలవు" అని కూడా చెప్పారు.

"కొన్ని పరిస్థితులలో ప్రయివేటు పారిశ్రామికులు అవసరమైన అభివృద్ధిని సాధించగలరు. కాని మరికొన్ని సందర్భాలలో వారు ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేరు" అని కూడా వాల్డార్ఫ్ ఆస్టోరియా హోటలులో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న 14 దూరప్రాచ్య దేశాలకు చెందిన 440 మంది ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ దేశాయ్ చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు—

"పారిశ్రామికంగా అభివృద్ధి చెందని ఇతర దేశాలన్నింటిలోలాగనే, భారతదేశంలో పరిస్థితులు విభిన్నంగా వున్నాయి. మాకు ఇష్టం వున్నా, లేకపోయినా, పరిస్థితుల ప్రాబల్యాన్ని బట్టి, ప్రభుత్వరంగం అనే ధోరణి తప్పనిసరి అవుతున్నదనేది మనం మనస్సులో వుంచుకోవాలి.

"విదేశాలనుంచి పెట్టుబడులను నిరంతరంగా ఆకర్షించడం అంగుకు అనుగుణమైన పరిస్థితులను సాధించడమనేది, భారతదేశపు విధానంగా ఇదివరకూ వుంది, ఇకముందు కూడా వుంటుంది. ఇలావచ్చే పెట్టుబడులను, మా ప్రణాళికలకు అనువైన రీతిని, పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకోవాలనీ కూడా మేము కోరుతున్నాము. భారతదేశంలో విదేశీ పెట్టుబడులమీద వస్తున్న ప్రతిఫలం "ఆకర్షణీయంగా" వుందనే నేను నమ్ముతున్నాను: విదేశీయులపెట్టుబడికి తగిన భద్రత, పూచీ కూడా రాజ్యాంగ నిబంధనద్వారా మేము కలిగించాము."

గత కొన్ని పంచవత్సరాలలోను అమెరికా—భారతదేశాలమధ్య సన్నిహితమైన సంబంధాలు ఏర్పడినవని భారతదేశపు లక్ష్యాలు, అవసరాలు, విధానాలపట్ల గతంలోకంటె హెచ్చుసానుభూతి, శ్రద్ధ అమెరికాలో కలదని తన పర్యటనలో పొందిన అనుభవాన్ని బట్టి చెప్పగలనని కూడా శ్రీ దేశాయ్ అన్నారు. ఇకముందు ఉభయదేశాల మధ్య సంబంధాలు మరింతగా బలపడగలవనే నమ్మకం తనకు కలదని కూడా చెప్పారు.

భారతదేశపు ప్రణాళికలు అత్యాశలతో కూడుకొన్నవని, వానికి కావలసిన నిధులను సమకూర్చుకోవడానికి భారతీయులు శక్తికొలది ప్రయత్నించడం లేదనే వాదనలను భారతి ఆర్థికమంత్రి ఖండిస్తూ ఇలా అన్నారు:

"మా పంచవర్ష ప్రణాళికలు దీర్ఘకాలాన్ని, భవిష్యత్తులో దాదాపు 25 సంవత్సరాలను దృష్టిలో వుంచుకొని తయారుచేస్తున్నాము. ప్రస్తుతం మా తలసరి జాతీయదాయం 1950-51 లో 55 డాలర్లు. దీనిని 1956 నాటికి ఈ ఆదాయాన్ని 100 డాలర్లకు పెంచాలని తొలి ప్రణాళికను లక్ష్యించాము. త్వరలోనే పూర్తికానున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళికకింద జాతీయదాయాన్ని నూటికి పాతిక రెట్లకు, అంటే తలసరి జాతీయదాయంలో ఇంకా పదిడాలర్లు పెంచాలనుకున్నాం. ఏ విధంగా చూచినా ఇది అత్యాశ అని వ్యవహరించేరు."

"మేము ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే, మా ఎగుమతులు పెరగాలి. భారతదేశపు సరుకులను విదేశాలు హెచ్చుగా కొనాలి. ఏవో కొన్ని ముడిపదార్థాలు, జనపనార, తేయాకు వంటివి మాత్రమే కాక, మామూలు పారిశ్రామిక వస్తువులనుకూడా మేము ఎగుమతి చేయవలసివస్తున్నాము. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన అమెరికావంటి దేశాలు శ్రేష్ఠమైన ఇతర పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తికి శ్రద్ధచూపి, మామూలు వానికి ఇప్పుడిస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవకాశమివ్వాలని కోరుతున్నాను."

కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ ఆరోగ్యాభివృద్ధి

అలహాబాద్, అక్టోబరు 6: గత శనివారం నాడు గుండెజబ్బుతో బాధపడిన కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆరోగ్యం క్రమేణా బాగుపడుతోందని సివిల్ సర్జన్ డా॥ ఎస్. ఎస్. బటర్జీ ఈ వేళ రాత్రి తెల్పారు.

ఢిల్లీనుంచి వచ్చిన గుండె జబ్బుల నిపుణుడు కర్నల్ ఎం. ఎస్. రావు, డా॥ బటర్జీ సాయంత్రం 7-30 గంటలకు శ్రీ శాస్త్రి ఆరోగ్యాన్ని మళ్ళీ పరీక్షించారు.

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం

మద్రాసు, అక్టో 6: నవరాత్రి పుట్టినాల సందర్భమున కొత్తపేట చామర్తి లోని శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో 8 వ తేదీ సాయి 6 గంటలకు విద్వాన్ శ్రీకోట సత్యరంగయ్యశాస్త్రి గారు తెలుగులో "శ్రీ వాదమీనుహోత్రేశ్వరం" గురించి ఉపన్యసిస్తారు. ఎస్. కె. పి. డి బాలకోన్నతి పాఠశాల బాలభక్తి బృందం చె భజన, చాత్రాలయవాసులచే "శ్రీ లక్ష్మీ అష్టోత్తర పఠనం జరుగుతుంది.

9 నేటి సాయంత్రం 6 గంటలకు పోలింగర్ సోదరీలు సంగీతిక చేరీ చేసారు.

బెంగాల్ వరదల్లో 40 మంది మృతి

సుమారు 10 లక్షల ఎకరాల పంటభూమి ముంపు

కలకత్తా, అక్టోబరు 6: రాష్ట్రంలో ఇంతకుముందు ఎన్నడు కనీవినీ ఎరుగనంతటి విపరీతమైన వరదలు ఇప్పుడు వచ్చాయనీ, సుమారు 10 లక్షలమందికి ఇక్కట్లు తెచ్చిపెట్టిన 1956 సంవత్సరం వరదలకంటే ఇప్పటి వరదలు హెచ్చుగా ఉన్నాయనీ, వరద బాధితుల సహాయ కార్యక్రమాలమంత్రి శ్రీ పి. సి. సేన్ ఈ వేళ శాసనసభలో తెల్పారు.

ఈ వరదలలో సుమారుగా 10 లక్షల ఎకరాల పంటచేలు మునిగిపోయాయనీ, లక్షలాది ప్రజలు నిరాశ్రయులయ్యారనీ మంత్రి చెప్పారు. ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి 40 మంది మరణించారని తెలుస్తోందనీ, వరదలవల్ల కలిగిన నష్టం అంచనాలు ఇంకా సరిగ్గా అందలేదనీ అన్నారు.

బాధితుల సహాయంకోసం, నిర్వాసితులైన కార్యక్రమాలను ప్రస్తావించి, రు 1 కోటి విలువచేసే పరుకులు పంపటం జరిగిందనీ. అయితే వరదల కారణంగా చాలాచోట్లకు వీటిని అందజేయటానికి వీలు కలుగలేదనీ శ్రీ సేన్ తెల్పారు. పశాతి, విమానబలాల సిబ్బంది, పోలీసులు ఇంతవరకు 95 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారనీ, కనీసం మరో 2 లక్షలమంది అయినా ఇంకా వరదలలో చిక్కుబడే ఉన్నారనీ చెప్పారు.

రాష్ట్రంలోని నగరాలన్నీ వరదలతో పరవళ్లు త్రొక్కుతున్నాయి. ముర్షిదాబాద్, నాడియా, 24 పరగణాలు. బీర్భం, మిడ్నపూర్, హౌరా, హుగ్లీ. జిల్లాలు, కలకత్తానగరం వరదల పాలయ్యాయి. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి సైనికశాఖ సిబ్బంది, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు స్వేచ్ఛగా కృషిచేస్తున్నారు. 100 వైద్యబృందాలు ఆయా చోట్ల పని చేస్తున్నాయి. దసరాపండుగ సందర్భంగా ఇచ్చిన శెలవులను రద్దుచేసి ఉద్యోగులను, ప్రభుత్వం సహాయ కార్యక్రమాలకు నియోగించింది. ముర్షిదాబాద్ జిల్లాలలో సురక్షిత ప్రాంతాలకు తరలింపబడుతున్న ఒక పిల్లవానితో సహా నలుగురువ్యక్తులు వాటుపడవలో ద్వారకా నదిని దాటుతుండగా పడవ తలకిందులై గంగపాలయ్యారు. ముర్షిదాబాద్ పట్టణంలో నిన్నరాత్రి భాగీరథి వరదలు అపాయ కరస్థాయిని దాటాయి. చుర్ణీది వరద ఇంకా పెరుగుతునే ఉన్నది. స్వరూప్‌గంజ్ వద్ద నది నీటిమట్టం ఈ ఉదయం అస్వస్థత సమదాయర స్థాయినిమించి మూడు అడుగులు ఉన్నది.

బంకా, హనూర్ వద్దుల వరదలు తిరుగుముఖం పట్టాయిగాని, కల్నా కట్వా విభాగాలు ఇంకా నీటి మయంగానే ఉన్నాయి. పుర్బస్థలి ప్రాంతంలో గట్లకు గండ్లుపడి పశాలమైన ప్రదేశాలు మునిగిపోయాయి ఈ ప్రాంతంలో సుమారు 25 వేల మంది నిరాశ్రయులయ్యారు.

పంచబట్, మైథాన్ డాములనుంచి నీరు వదిలినా నిన్నరాత్రి నుంచి దామోదర్ నది వరద మళ్ళీ పెరుగుతునే ఉన్నది.

బుర్ద్వాన్ జిల్లా మేజస్ట్రేట్ అందజేసిన సమాచారాన్నిబట్టి, ఖిడియా రైల్వేస్టేషన్ సమీపంలో అజయ్‌నదికి పడిన రెండుగండ్లలోంచి నీరు ప్రవహించి, విశాలమైన ప్రాంతాలను మునిగిపోయాయని తెలిసింది. కుట్టీ ఘాట్ మరుగుకాలువ దెబ్బతినటంతో, దంపర్ వాగోరో విభాగంలో వరద పరిస్థితి విషమించింది. హుగ్లీ జిల్లా మేజస్ట్రేట్ నిన్న ఆ ప్రాంతానికి పోలీసు బృందంతో సహా వెళ్లి వరదలో చిక్కుబడినవారిని రక్షించారు.

బాధితుల సహాయంకోసం ఉదారంగా విరాళాలు పంపవలసిందని ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ విజ్ఞప్తిచేశారు.

పంచాయతీలు, సహకార సంఘాలద్వారా దేశాభ్యున్నతి

శ్రీ నెహ్రూ వివరణ

పూనా, అక్టోబరు 5: భవిష్యదభ్యున్నతికి గ్రామ పంచాయతీలు సహకార సంఘాల సహాయంతో రాజకీయంగాను, ఆర్థికంగాను గట్టిపునాది వేయటానికి భారతదేశం యత్నిస్తున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

అధికార కేంద్రీకరణకు మొగ్గుచూపుతున్న నేటి ప్రపంచంలో ఆర్థికవృద్ధికి సంబంధించిన పెక్కు బాధ్యతలను గ్రామపంచాయతీల పరంచేయటం ద్వారా అధికారాన్ని కేంద్రీకరణకు భారతదేశం కృషిచేస్తున్నదని ఇక్కడ బ్రహ్మాండమైన ఒక బహిరంగసమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని తెలియజేశారు.

"ఈవిధంగా తన ప్రత్యేక పరిస్థితులకు అనుగుణమైన ఒక క్రొత్తప్రణాళిక అనుసరించటానికి భారతదేశం ప్రయత్నిస్తున్నది. దేశం నిర్ణయించుకున్న ప్రజాస్వామిక వ్యవస్థకు గూడా అది తగినదిగుంది. కాపిటలిజం, కమ్యూనిజాల అనుభవాల ద్వారా లాభం పొందదలచినప్పటికీ ఈ రెండు పద్ధతులకు మనము అనుకరించటం లేదు." అని ప్రధానమంత్రి విశదీకరించారు. దారిద్ర్యనిర్మూలనకు కొనసాగిస్తున్న ఈ పోరాటంలో శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాలు రెండు, దేశానికి తోడ్పడగల అయుధాలని వీరు స్పష్టంచేశారు.

రెండు గంటలపాటు చేసిన తన ప్రసంగంలో ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని, శ్రీ వి. కె. కృష్ణమీనన్, జనరల్ తిమ్మయ్యలపై వచ్చిన విమర్శలను గూడా శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

స్వాతంత్ర్య పార్టీని ఉదాహరించి, ఆర్థిక ప్రణాళికలేవీ అసలు ఉండరాదనీ, ఆర్థిక కార్యక్రమాలపాలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోరాదనీ ఆ పార్టీ ప్రతిపాదిస్తున్నదన్నారు.

ఈ 20 వ శతాబ్దంలో అలాంటి విధానం కొనసాగే వాదించటం తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

ఆర్థికాభివృద్ధికి వ్యాపార ప్రభుత్వరంగాలు రెండు అవసరమే నన్నారు.

అధికార కేంద్రీకరణకు మొగ్గుచూపుతున్న నేటి ప్రపంచంలో ఆర్థికవృద్ధికి సంబంధించిన పెక్కు బాధ్యతలను గ్రామపంచాయతీల పరంచేయటం ద్వారా అధికారాన్ని కేంద్రీకరణకు భారతదేశం కృషిచేస్తున్నదని ఇక్కడ బ్రహ్మాండమైన ఒక బహిరంగసమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని తెలియజేశారు.

"ఈవిధంగా తన ప్రత్యేక పరిస్థితులకు అనుగుణమైన ఒక క్రొత్తప్రణాళిక అనుసరించటానికి భారతదేశం ప్రయత్నిస్తున్నది. దేశం నిర్ణయించుకున్న ప్రజాస్వామిక వ్యవస్థకు గూడా అది తగినదిగుంది. కాపిటలిజం, కమ్యూనిజాల అనుభవాల ద్వారా లాభం పొందదలచినప్పటికీ ఈ రెండు పద్ధతులకు మనము అనుకరించటం లేదు." అని ప్రధానమంత్రి విశదీకరించారు. దారిద్ర్యనిర్మూలనకు కొనసాగిస్తున్న ఈ పోరాటంలో శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాలు రెండు, దేశానికి తోడ్పడగల అయుధాలని వీరు స్పష్టంచేశారు.

రెండు గంటలపాటు చేసిన తన ప్రసంగంలో ద

డాక్టుమెంటరీ ఫిలిముల అమ్మకం ప్రదర్శనం కాశ్మీర్ ఉత్సవాలు, ఇండియా తయారు, తిలక్, చేతిపనిముట్లు, పారిశ్రామిక మైనారు II, ఖేడాపని, ఇటీవలి వార్తా చిత్రాలు; పిల్లల థియేటరులో పా॥ 6కు : 0.25నా॥ పై.
DA 59/258

ఏజెంట్లు కావలెను

కాశ్మీరు అందు అంగవస్త్రములకు విరామ సమయములో పనిచేయగల యేజెంట్లు కావలెను. పాంటిల్సు, విదరములు ఉచితము : Western Textiles, Ludhiana (18)

నేటినుండి ప్రారంభము

మా బ్యాంకి బ్రాంచి ఒకటి
(205, ఒప్పన్నకార వీధి)
కోయంబత్తూరులో
నేడు తెరువబడుచున్నది
ఇది మా 72 వ బ్రాంచి
ఇందులో, విదేశ మారక వ్యాపారంతో సహా అన్నిరకాల బ్యాంకు వ్యాపారాలు జరుపబడును.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్
H. O. మచిలీపట్నం

FLOODLIGHT

త్వరలో ప్రారంభం

మిశ్రమ ఎరువులు, సూపర్ ఫాస్ఫేటు, ఇన్ సెక్టిసైడ్సు (అనగా పైరులకు కావలసిన మందులు) మొదలైనవి తయారుచేయుటకు, నూతన మిషనరీతో, నూతన పథకంతో ఆంధ్ర ప్రదేశంలో ఒక నూతన ఫాక్టరీ.

సూపర్ ఫర్టిలైజర్ కంపెనీ
సూళూరుపేట
(నెల్లూరు జిల్లా)
ప్రొప్రయిటర్లు:
కె. విశ్వనాథం అండ్ కో,
17, అంగప్పనాయక్ వీధి,
మదరాసు - 1

పై ఎరువులకు ఏజన్సీలు కావలసినవారు వెంటనే మా మద్రాసు అడ్రసుకు వ్రాయవలెను.

అందులో విశేషమైనది ఏముంది!

తెలిసింది, ఒక ప్యాకెట్టు గ్లూకో బిస్కట్లు ఉన్నాయి! పిల్లల పథ్య ఆహారములో ఒక భాగముగ పార్లేవారి శక్తినిచ్చు గ్లూకో బిస్కట్లను యిచ్చుట ఎంతో మంచిది.
ఉత్సాహవంతులైన పిల్లల ఆహారముతో ఎల్లప్పుడూ కమీనము ఆరు కరకరలాడే తాజాయైన గ్లూకో బిస్కట్లను పెట్టి వంపండి. లేక వారికి యీ రుచికరమైన తియ్యని బిస్కట్లను ప్రోద్దున్న యివ్వండి.

జ్ఞాపకముంచుకోండి: శక్తినిచ్చే పార్లేవారి గ్లూకో బిస్కట్లు మీ పిల్లలకు ఎంతో మంచివి. రోజూ వారికి ఆరు బిస్కట్లను పెట్టండి.

పార్లేవారి
గ్లూకో
బిస్కట్లు

పార్లే ప్రోడక్ట్స్ మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-24.

'సిల్వియాను పెళ్లాడదలిస్తే అభ్యంతరం చెప్పేవాడినికాదు'

దాంపత్య జీవితంలో రేగిన తుపాను: కోర్టులో నానావతి వాఙ్మూలం

బొంబాయి, అక్టోబరు 6 : బొంబాయి వర్తకుడు శ్రీ ప్రేంభగవాన్ దాస్ అహూజా హత్యానేర విచారణ సందర్భంలో సెషన్సుకోర్టులో నేవీ భారతి నౌకాదళాధిపతి అడ్మిరల్ కటారి, శ్రీమతి సిల్వియా నానావతిలతోపాటు 14 మంది నిడెఫెన్సు సాక్షులుగా కమాండరు శ్రీ కె. యం. నానావతి పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ సాక్షులలో చాలామంది తిప్పడు సాక్షిమిచ్చారని కూడా శ్రీ నానావతి అన్నారు.

ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ నిన్నటితో పూర్తయింది. నేడు డిఫెన్సుసాక్షుల విచారణ ప్రారంభించారు. మొదట కమాండరు శ్రీ నానావతి వాఙ్మూలమిస్తూ న్యాయమూర్తి వేసిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. శ్రీ నానావతి ఈ సందర్భంలో ఈక్రింది విషయాలు వెల్లడించారు.

"ఏప్రిల్ 27 న కమాండరు రామ్యూల్ నన్ను పోలీసు డిప్యూటీ కమీషనరు శ్రీ జాన్ లోబోకు లాంగి పొమ్మని సహాయిచ్చిన మాట నిజమే. అయితే నేను ఒకవ్యక్తిని రివాల్వరుతో కాల్చినమాట కామ్యూల్‌కు చెప్పానన్నదం మాత్రం నిజంకాదు. పైగా శ్రీ లోబోకు లాంగినప్పుడు నేను పాట్టిచేతులచొక్కా, ప్యాంటు వేసుకుని ఉన్నట్లు చెప్పడం సరియైనది కాదు. నేను వేసుకున్న దుస్తులు ఇప్పుడుకొరువారిఎదుటవున్న వేలాంగి పోయినపుడు నాచేతిపై గాట్లుగాని గాయాలుగాని లేవు. అయితే మణికట్టుపై కొంచెంగా రాచుకుపోయినట్లుగా గుర్తులున్నాయి. అవి కొద్దిగా కొప్పి కలిగించాయి. నన్ను అప్పుడు నిర్బంధంలోకి తీసుకువెళ్లారు. నేను ఒక రివాల్వరును, మూడు తూటాలను మూడు ఖాళీతూటాలను అప్పగించి పంచాయతీదారుల సమక్షంలో ఒక నాఙ్మూలంపై సంతకం చేశాను."

అహూజా పడకగదినుంచి పోలీసులు తీసుకున్న గొడ్డుమచ్చెను కొగితం కమాండరు శ్రీ నానావతి గుర్తుపట్టారు. అయితే పంచాయతీ జరిగేటప్పుడు పోలీసులు అందులో ఏమికనుక్కున్నది చెప్పలేకపోయారు. గుండ్లు కూడా చూసిన గుర్తు లేదని చెప్పారు. స్నానాల గదిలో రక్తపుమరకలు గురించి ప్రశ్నించగా అప్పటికి ఉద్రేకంలో రక్తంచూసిన జ్ఞాపకంకూడా లేదని చెప్పారు.

"నాకప్పుడు తోచిందల్లా ఒకటే. అహూజా పడిపోగానే భవనంనుంచి బయటపడి పోలీసులకు చెబుదామనే. కిటికీగాజుఅద్దం పగిలిన సంగతి కూడా నాకు గుర్తులేదు" అని శ్రీ నానావతి తమసాక్ష్యంలో వివరించారు. శవపరీక్ష ఫలితంకూడా తమకు తెలియదనీ, అహూజా శిరీరంనుంచి తీసివేసుండు తమ రివాల్వరునుండి ఆకస్మికంగా ఆ పేలుగుళ్లలో వెళ్ళిపోయినదేనని చెప్పారు.

సిల్వియాచేసిన ద్రోహం

న్యాయమూర్తి: మీభార్య సిల్వియా అహూజాతో దగ్గరసంబంధం ఏర్పరచుకున్నట్లు మీరు అనుమానించినందునే ఈ చర్యకు పూనుకున్నట్లు సాక్షులు చెప్పారు. దీనికి మీరేం చెపుతారు?

నానావతి: నేను అహూజాను కాల్చలేదు. నాభార్య నాకు ద్రోహంచేసిందన్న సంగతి నాకు తెలుసు. ఆరోజు ఆమె ఆరోజు అనగా ఏప్రిల్ 27 మధ్యాహ్నమే చెప్పింది."

సాక్షుల్ని పిలిపించుకుంటారా అని అడగగా శ్రీ నానావతి ఈక్రిందివారిని ఉదహరించారు.

శ్రీ ఎ. వి. బాలిగా, శ్రీమతిసిల్వియా నానావతి, కేజగు సోనానే, అడ్మిరల్ కటారి, కమాండోరీ నందా, లెఫ్టినెంట్ ఓంప్రకాశ్, కమాండరు ప్రకాశ్, లెఫ్టినెంట్ కమాండరు కూపర్, కెప్టెన్ కోహ్లీ, శ్రీమతి నానావతి (నానావతి తల్లి) శ్రీ కె. యం. దేశాయి, (అడ్వకేటు) వీరుగాక ఒకవార్తాపత్రిక ఫోటోగ్రాఫరు, క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా గుమాస్తా, గిర్గాం మేజస్ట్రేటు కోర్టు గుమాస్తాకూడా ఉన్నారు.

కమాండరు నానావతి ప్రమాణంచేసి సాక్ష్యం మివ్వడం ప్రారంభించారు. డిఫెన్సు న్యాయవాది ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నానావతి ఇలా అన్నారు:

"రివాల్వరు కొన్నదంలో నేను చాలా సమర్థుడనని ప్రతీతి. గురిచూసి కొట్టడంలో కూడా నాకు బాగా అనుభవం ఉన్నట్లు తెలిసినదే. నేను నౌకాదళంలో 18క్షి సంవత్సరాలు పని చేశాను. ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామ సందర్భంలో ఉత్తర అట్లాంటిక్‌లో బాగా పనిచేశాను, బర్మాలో అరాకాన్‌పై దాడి సందర్భంలో 6 నెలలపాటు ఉన్నాను. 38 క్యాలిబర్ రివాల్వరు ప్రేల్చడం నాకు బాగా తెలుసు. ఇప్పటికి అటువంటి రివాల్వరు వందలకొలదీ రౌండు ప్రేల్చాను" ప్రేల్చడంలో ఇంకా తమకు గల ప్రావీణ్యం వివరించాక శ్రీ నానావతి తన భార్య గురించి ఇలా చెప్పారు.

నానావతి దాంపత్యజీవితం

"1949 జులైలో సిల్వియాతో నాకు వివాహమైంది. ఇద్దరు మగపిల్లలు, ఒక కుమార్తె కలిగారు. ఈ సంఘటన జరిగే వరకు మా దాంపత్యజీవితం చాలా హాయిగానే వుండేది. డ్యూటీ మీద నౌకాప్రయాణం చేయాల్సి వచ్చినపుడు భార్యా, పిల్లల్ని, ఎప్పుడు తిరిగి మాద్దామా అని తహతహలాడేవాడిని. ఏప్రిల్ 18 న నేను ఒకసారి తిరిగి వచ్చాను. నేను, నాభార్య, నా పాప దగ్గరుండు, అతని భార్య కలిసి అహమ్మదాబాదు నగరం వెళ్ళి మూడురోజులుండొచ్చాం. అప్పుడు కూడా నా భార్య ప్రవర్తన మామూలుగానే కనుపించింది. అయితే క్రమంగా ఆమె నడతలో నాకు ఆశ్చర్యం కలిగించింది. అంతా ప్రేమగా చూడలేదు. పిలిస్తే పలుకుసాగా మాట్లాడేది కాదు. ఏమిటని రెండు మూడుసార్లు అడిగాను. బదులు చెప్పక తప్పించుకుంది. ఈ సంఘటన (అహూజామరణం) జరిగేరోజు వరకు ఆమెను అనుమానించాల్సిన అవసరం కలుగలేదు. ఆరోజు భోజనం చేసేముందు కూర్చుని వుండగా నా భార్య మెడమీద చెయి వేసే దగ్గరగా తీసుకోబోయాను. కాని ఆమె బిగుసుకుపోయింది. ఏమిటని అడిగితే చెప్పలేదు. భోజనమయాక ఆపలు ఆమె నన్ను ప్రేమిస్తున్నదా లేదో చెప్పమని గట్టిగా అడిగాను. మాట్లాడలేదు. పోనీ ఎవరినైనా ప్రేమిస్తున్నావా? అని అడిగాను. బదులు చెప్పలేదు. కొంతకాలంక్రితం నా తమ్ముడు చేసిన ఒక విందుకు నా భార్య హాజరుకాలేదు. ఎందుకని అడిగితే కుమారి అహూజా విందుకు పిలిచిందని చెప్పింది. అది నాకు మనసులో ఉండి గుర్తుకొచ్చి 'అహూజా యేం?' అని అడిగాను. అవునని చెప్పింది. నువ్వు నా పట్ల సక్రమంగా ప్రవర్తిస్తున్నావా? అని కూడా అడిగాను. 'లేదు' అని తల వూపేసరికి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. నమ్మలేకపోయాను. నా భార్యను నేనెంతో నమ్మాను. కాని జరిగినదానికి నేనెంతో బాధపడ్డాను.

ఇక నేవెళ్ళి ఆ అహూజా సంగతేమిటో తేల్చుకోవాలని చెప్పాను. 'వెళ్ళద్దు, అతన్ని కాల్చేస్తారేమో సుమీ!' అంటూ నామీద చెయి వేసింది. నేనందుకు ఒప్పుకోలేదు. 'నే చేసేదేమీ లేదేమో. అవసరమయితే నన్ను నేనే కాల్చుకుంటాను' అన్నాను. నాకు నాభార్య సంగతి తెలియగానే, అహూజా పోనీ పెళ్ళి చేసుకుంటాడా నన్ను? అని అడిగాను. ఆమె ఏమీ గొణిగింది. పోనీ మన పిల్లల కోసమన్నా అహూజాను ఇక చూడనని మాట ఇవ్వవా? అని అడిగాను. కాని దానికికూడా సమాధానం చెప్పలేదు."

"నేను నా భార్యాపిల్లల్ని మెట్రో సినిమాహాలున్నదిందాకా, సరాసరి ఐ. యిన్. యస్. మైనూరు నౌకావర్గానికి వెళ్ళి రివాల్వరు, ఆరు రౌండ్లు తీసుకున్నాను. ఇందుకు కెప్టెన్ కోహ్లీ అనుమతి కూడా ఇచ్చారు. పిల్లలకు కనపడకుండా దూరంగా ఇళ్ళి కొల్చుకుందామనుకున్నాను. కారులో ఎక్కాను. అహూజా ఇంటికి వెళ్లాను. నా భార్య అంతికముందు చెప్పిన సంగతి గుర్తుకొచ్చింది. అందుకని కారు దగ్గిర కెళ్ళి రివాల్వరును కవరులో పెట్టి చేతికి తీసుకొన్నాను."

అహూజాగదిలో సంభాషణ

"పడకగదిలో అడుగెట్టానో లేదో అహూజా డ్రెస్సింగ్ టేబుల్ ముందు కనుపించాడు. సరాసరి అతనిదగ్గిరకు వడిచాను. 'నువ్వొక నీచుడివి' అన్నాను.

నా రాకకు అతి నాశ్చర్య పోయినట్లున్నాడు. 'సిల్వియాను పెళ్లి చేసుకుని పిల్లల్ని చూస్తావా?' అని అడిగాను. అతనికి కోపం వొచ్చింది. 'నేనెనుభవించిన ప్రతి స్త్రీని పెళ్లి చేసుకోమన్నావా? ఛ...ఛో... లేకపోతే గెంటేస్తాను' అని కస్సుమన్నాడు. అతని కళ్లు ఎర్రగా మారాయి. నేను రివాల్వరున్న ప్యాకెట్‌ను బల్లపై వుంచాను. 'నువ్వు చేసిన దానికి నిన్ను శిక్షిస్తాను' అన్నాను. అహూజా వెంటనే ఆ ప్యాకెట్ లాక్కోబోయాడు. నేను దానిని పట్టుకుని అహూజాకు అందకుండా చేశాను. కాని అతను నాచేతిని మెలిపెట్టాడు. రివాల్వరుకోసం పెనుగులాటలో రెండు గుండ్లు ప్రేలాయి. మొదటిదానికి అహూజా నాచేతిని పటుకు ప్రేలాడాడు. నాచేయి క్రిందకు అకస్మాత్తుగా జారిపోయింది. నేను బయటకు వడిచాను."

"అహూజా ఇల్లు లీవస్ క్యోతి మెట్లు దిగుతూ రివాల్వరు ఖాళీ చేశాను. అందులో మూడు తూటాలు, మూడు ఖాళీవి వున్నాయి. దాన్ని బట్టి మూడు ప్రేలివుండవచ్చని తెలవాను."

ఆ తరువాత తాను డిప్యూటీ కమిషనరుకు ఎలా ఈ వృత్తాంతం నివేదించిందీ శ్రీ నానావతి వివరించారు.

"అసలు ఈ సంఘటన జరుగడానికి మునుపు అహూజా ఇంటికివెళ్లాను. కాని అతన్నిగురించి విన్నాక 'క్రేం' అని అతన్ని సంహరించటానికి సిద్ధపడే వారిలో నేను చివరివాడినని చెప్పగలను. పడకగదిలో ఈ సంఘటన జరగడానికి సుమారు అరనిముషం లేదా ఒక నిముషం పట్టివుంటుంది."

పబ్లిక్ ప్రాసిక్యూటరు క్రాసుపరీక్ష చేశాక నానావతి ఇలా చెప్పారు.

"అహూజా నా చేతుల్లో చనిపోయాడని నాకప్పుడు తెలిసింది. రివాల్వరు కొల్చడంలో సమర్థుడనని నాకు తెలుసు. కాని ఆ పెనుగులాటలో ట్రిగ్గరుపై నా అధీనం లేదు. రివాల్వరు క్రిందపడవేసివుంటే అహూజా చనిపోయేవాడు గాదు."

ప్రాసిక్యూటరు: భార్య మరొక ప్రియునితో కాలక్షేపం చేస్తుంటే బాధపడే భర్త ఆమె ప్రియునిచంపటం ధర్మమని మీ భావమా?

నానా: కాదు.

శ్రీ నానావతి ఇంకా ఇలా చెప్పారు:

"పక్కలకు ఏవో మంగులుకోసం 'మైనూరు' నౌకావర్గానికి వెడుతున్నానని మెట్రో సినిమాప్రస్తా నా భార్యకు చెప్పాను. ఆమెను తిరిగి గం. 5-55 లకు కలుస్తానని చెప్పాను. అహూజావద్దకు వెడుతున్నానని చెప్పలేదు. నిజానికి నా భార్యగనుక అహూజాతో వుంటానని చెప్పివుట్లయితే, గౌరవనీయంగా ప్రవర్తించడానికి అతనికి అటువంటి అవకాశం ఇచ్చి వుండేవాడిని. కాని అతను నిరాకరించినట్లయితే అతన్ని వాలుగుతున్ని గ్రుద్ది రావాలని అనుకున్నాను. ఆ వుద్దేశంతో అహూజా ఇంటికి వెళ్ళాను."

మరికొన్ని ప్రశ్నలడిగాక శ్రీ నానావతి ఇలా అన్నారు.

"నేను ఆత్మహత్య చేసుకుని, సిల్వియాకు స్వేచ్ఛ ఇవ్వడానికి సిద్ధపడ్డాను."

"1949 జనవరిలో సిల్వియా ఆరోగ్యం కోలుకోవడానికి ఢిల్లీకి వెళ్ళే ఏర్పాటు చేశానని, అయితే ఆమె ఎవరితో తిరిగి వచ్చిందో తమకు తెలియదని, శ్రీ నానావతి చెప్పారు. ఈ సంఘటన జరిగిన రెండు వారాలకు మాత్రమే సిల్వియా అహూజాతో కలిసి తిరిగి వచ్చిన విషయం తమకు తెలిసిందని వివరించారు. అహూజాకు సిల్వియా వ్రాసిన మూడు ఉత్తరాలను చూపించగా కమాండరు నానావతి అవి ఆమె వ్రాసినవేనని దస్తూరిబట్టి తేలుతోందని ధృవపరిచారు. రెండు చదివి వినిపించారు. తాము నిర్బంధంలో ఉన్నందున తమ భార్యతో ఈ ఉత్తరాలలోని విషయాల గురించి చర్చించలేకపోయామని ఒక ప్రశ్నకు శ్రీ నానావతి సమాధానమిచ్చారు. ముగ్గురు వివాహితస్త్రీలతో అహూజాకు సంబంధం ఉండేవి సంగతి తమను కోర్టులో ప్రశ్నలు వేసేవరకు తెలియనే తెలియదన్నారు. రేపు కూడా విచారణ జరుగుతుంది.

క్రితంరోజు క్రాస్ పరీక్ష

న్యాయమూర్తి: మీరు పడకగదిలో ప్రవేశించినపుడు మీ చేతిలో ఒక బూడిదరంగు కవరు వున్నదనీ, అందులో 6 ఖాళ్ళు గల రివాల్వరే వున్నదనీ సాక్షులు అన్నారు. అప్పుడు అహూజా తువ్వాలు చుట్టుకొని అద్దం ముందు నిలబడి తిలగుర్వు కొంటున్నాడని కూడా వారు అన్నారు. ఈ ఆరోపణల గురించి మీరేమైన చెబుతారా?

నిందితుడు: నేను చెప్పేదేమీ లేదు.

న్యాయమూర్తి: గదిలోకి వెళ్ళాక మీరు రివాల్వర్‌తో 8 సార్లు కాల్చి అహూజాను అతని స్నానాలు గదిలో చంపినట్లు సాక్షులు ఆరోపించారు. దానిని గురించి మీరేమైనా చెబుతారా

నిందితుడు: నేను బుద్ధి పూర్వకంగా అహూజాను చంపానన్నదే నిజంకాదు. రివాల్వర్ కోసం మా ఇద్దరికి పెనుగులాట జరిగింది. అప్పుడు కొన్ని గుండ్లు ప్రేలాయి. అహూజాను చంపతలిచినట్లయితే అద్దంముందు వున్నప్పుడే అతని దేహాన్ని గుండ్లతో నింపివుండేవాణ్ణి.

'గుండ్లు పేలిన శబ్దం' స్నానాల గదిలోని కిటికీకి తిలుపు అద్దం పగిలిన చప్పుడూ విని అంజని, కుమారి ఆహూజా గబగబా గదిలో కివచ్చారనే దాన్ని పూర్తిగా నిజంకాదు. వాళ్ళు వచ్చినప్పుడు నేను చేతిలో రివాల్వర్‌తో నిలబడి వున్నానని అనటమూ, కుమారి అహూజా 'ఏమిటి ఇది' అని నన్ను అడిగిందనటమూకూడా పూర్తిగా నిజంకాదు. నేను పడకగది తలుపు దగ్గరే వుండి, తలుపు తీద్దామని అనుకొంటుండగానే తలుపు తెరుచుకొని కుమారి అహూజా తొందరగా లోపలికి వచ్చింది. నేనేమీ అన్నట్లు జ్ఞాపకం లేదు. సరాసరి బయటకు వెళ్ళిపోయాను.' అనికూడా నానావతి చెప్పారు.

న్యాయమూర్తి: ఎవరూ అడ్డం రావద్దనీ, అస్తే కాల్చివేస్తానని అంటూ, రివాల్వర్‌ని అంజని నడుముకు గురిపెట్టి, మీరు వెళ్ళిపోయినట్లు ఆరోపించారే?

నిందితుడు: నేను ఎవరితోనూ ఏమీ అనలేదు. ఆ గదిలోనుంచి నేను బయటికి వెళ్ళినప్పుడు రివాల్వరు ఎవరి మీదికైనా వున్నదేమో నాకు తెలియదు. మీదికైనా వున్నదేమో నాకు తెలియదు.

ప్రశ్న: చౌకీదారూ, అంజనీ బయటికివచ్చి, పోలీసులు వచ్చేవరకూ ఆగమని మీతో అన్నారటగా?

జవాబు: నాకు జ్ఞాపకం వున్నంతవరకూ, నేను అట్లా బయటకువెళ్ళి, కారు ఎక్కి ఆ ఇంటి ముందునుంచి రోడ్డుమీదకు వెళ్ళిపోయాను. మొదటి గేటుదగ్గరికి వెళ్ళేసరికి కొందరు పోలీసులను గురించి బిగ్గరగా కేకలు పెడుతూండటంవల్ల కారువేగం తగ్గించాను. నేనే పోలీసులకు చెప్పటానికి వెడుతున్నానని మళ్ళీ కేకపెట్టి, కారు నడుపుకు వెళ్ళిపోయాను.

ప్రశ్న: ఆ సమయంలో చౌకీదార్ పూరణ్ సింగ్ మిమ్మల్ని, అహూజాని ఎందుకుచంపారని అడిగాడనీ అహూజాకీ భార్యకీ ఏదో సంబంధం వున్నదనీ, మీరిద్దరూ పెచ్చి పడ్డారనీ మీరు జవాబు చెప్పారనీ అరోపిస్తున్నారే?

జవాబు: ఒక చౌకీదారు వచ్చి ఆపితే ఆగి, నా కుటుంబ విషయాలు వాడితో చర్చించానన్నటం కేవలం హాస్యాస్పదం. అందులోనూ వాడి ముక్కు ముఖం కూడా నేనెరుగను.

ఇన్‌స్పెక్టర్ మోకాషీ సాక్ష్యం

తర్వాత ప్రాసిక్యూషన్ వారు ఈకేసు దర్యాప్తునుపడిపిన ఇన్‌స్పెక్టర్ మోకాషీచేత సాక్ష్యం ఇప్పించారు. ఆయన ఈ విషయాలు చెప్పారు: ఏప్రిల్ 27 న నిందితుడువచ్చి లోబడిన తర్వాత నేనూ, సూపరింటెండెంటు కోరీ ఆయనను ప్రశ్నలడిగాము. ఆయన వంటిమీదగానీ, బట్టలమీదగానీ గాయాలూ, నెత్తురుమరకలూ ఏమీ కనిపించలేదు. అప్పుడు ఆయన తెల్ల అరచేతులచొక్కా, తెలుపుమూదిరిగానే వున్న పంట్లూ తొడుకొని వున్నారు ఏప్రిల్ 30 వరకూ పోలీసు లాకప్‌లో వుంచి, ఆయనను ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు వుత్తరువుపై నాకౌంటర్ కోర్టులకు అప్పగించాము. 27 వ తేదీ రాత్రి 11.30 ప్రాంతాల నిందితుని తల్లిదండ్రులు ఆయనను చూడటానికి రాగా అనుమతించాము. నాపై అధికారుల వుత్తరువుల ననుసరించి నిందితుడు బట్టలు మార్చుకోవటానికీ, లాకప్‌లో మంచం వేసుకోవటానికీ వీలుకలిగించాము. ఆయనను వేరే ఒక గదిలో వుంచాము.

శాస్త్రీయ సంగీతంలో ఆంధ్రుల వెనుకంజ

గోపాలరెడ్డి విచారం

కాకినాడ, అక్టోబరు 4: "శాస్త్రీయ సంగీతంలో అగ్రతాంబూలం తమిళులదే. ఆ తరువాతి మహారాష్ట్రులు, వంగీయులు, వస్తారు. ఆంధ్రులు ఈ రంగంలో వెనుకబడివున్నారు. కనుక మనం కూడా త్వరలో ఉన్నతి స్థాయి నందుకోవాలి" అని కేంద్ర రెవెన్యూ, పౌరవ్యవహారాల మంత్రి శ్రీ వెజవాడ గోపాలరెడ్డి నిన్న సరస్వతీ గానసభ వారి సూర్యకళా మందిరానికి ప్రారంభం చేస్తూ సూచించారు. కార్యదర్శి శ్రీ సి. శ్రీనివాసరావు నివేదిక సమర్పించారు. ఇప్పటికి ఈ మందిర నిర్మాణానికి రు 65 వేలయిందని, ఇంకా 25 వేలు కావాలని, అందులో తెలిపారు.

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ స్వర్ణోత్సవం జరుపుకోగలిగిన ఈ గానసభ ఎంతయినా ప్రశంసనీయమన్నారు. శాస్త్రీయ సంగీత సాధనకు, కళారాధనకు ఈ మందిరం పూజాపీఠం కావాలని తమ ఆకాంక్ష వెల్లడించారు. భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయవచ్చునని తెలిపారు. ఇటువంటి కళా మందిరాల, నాట్యశాలల, నిర్మాణానికి తృతీయ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం కొంతసొమ్ము కేటాయించినని చెప్పారు.

శ్రీ లక్కరాజు సుబ్బారావు కందన మర్పించారు.

నిన్న మధ్యాహ్నం గాంధీ ప్రచురణాలయానికి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభం చేశారు. శ్రీ యం. వి. కృష్ణారావు స్వాగతమిచ్చారు. నేటి ఉదయం వైద్య కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభం చేశారు. శ్రీ వి. యస్. కృష్ణ అధ్యక్షత వహించారు.



వేసవిముందు ఓ ప్రత్యేక ఆకర్షణ

తేలిక
వాయిదాలపై
ఎక్కువ ధర
చెల్లించకుండానే కొనండి

● ఇంతకు ముందెన్నడూ ఇలాంటి సౌకర్యం కలిగించబడలేదు
* ఈ ఏర్పాటు 1959 డిసెంబరు 31 వ తేదీ వరకే వుండును
* మీరు ఎంత తొందరగా కొంటే వాయిదా మొత్తం అంత తక్కువగా వుండును.

ఇతర వివరాలకోసం మీ సమీపంలోగల ఉషా పంకాల వ్యాపారిని కలుసుకోండి

ఉషా నుకొని నిశ్చింతగా వుండండి

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్.

ఏజెంట్లు : మెసర్సు ఏజెంట్సు & డిస్ట్రిబ్యూటర్సు ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు - 1.

సర్కార్స్ ఆటో మొబైల్స్

అధికారం పొందిన

సబ్ డీలర్లు

జీపులు, వివిధ ఉపయోగములు గల వాగనులు, పికప్స్, సరకులు, ప్రయాణీకులు చేరవేయు బస్సులు, ఫైర్ ఇంజనులు
(ALL 4 X X W. D.) లకు
పడమటి గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలకు అధికారం పొందిన డీలర్లు.

హెడ్ ఆఫీసు : విజయవాడ. | బ్రాంచి ఆఫీసు : గుంటూరు.

- CAS-1/58.59
Tా దక్షిణ ఇండియా ఆఫీసు : 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.
కార్టన్‌కల 5 ఔన్సుల సీసాలలోను, కార్టన్‌లేని 10 ఔన్సుల సీసాలలోను, కాస్టోరాల్ యిప్పుడు లభించును.

"ప్రోటెక్స్ అంటేనే నాకిష్టం. ఎందుకంటే, అది చాలా చవక; మా ఇంటిలో అందరికీ పనికి వస్తుంది."



చక్కని సువాసన, సర్వప్రయోజనకరమైన మేలిరకం టాల్క్ కలది ప్రోటెక్స్. స్నానం తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోడానికి అదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా విండా వచ్చే ప్రోటెక్స్ కొనుక్కోండి.

ప్రోటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాయిలెట్ పౌడర్.

నరేసు కాఫీ

అచ్చమైన కాఫీ
అసలైన కాఫీ
నిజమైన తేడాలతో

వ్యక్తిగత రుచులకు అనుగుణ్యంగా
4 ప్రత్యేక రకాలు:

ఎప్పుడు ఎలాగే అన్నదే కాఫీ ప్రేమికులు-ప్రతివారూ ఒక కప్పు మంచి కాఫీ ముఖ్యంగా నరేసు కాఫీ అంటే ఎంతో ఆనందపడతారు. నేడు నరేసు కాఫీ పెళ్లి పార్టీలకు, హోటళ్లకు, రెస్టారెంటు వగైరాలకు మొత్తముగా బల్క్ ప్యాకింగులలో లభిస్తూంది.

(1) ఫ్లాంటేషన్ పిబెరీ
(2) ఫ్లాంటేషన్ రాయల్ ఎక్స్ట్రాబోల్డ్
(3) అరేబియాన్పెల
(4) బ్లెండెడ్

నరూస్
మాన్యుఫ్యాక్చరింగ్ కం.ప్రైవేటు లిమి.,
శేలము & మద్రాసు.

అద్భుతమైన మెరయుచు పొంగే

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

- కడుపుకు స్వస్థత చేకూర్చును
- దేహములోని మలినములను పోగొట్టును
- చల్లదనము నిచ్చును

గుణము కలిగిస్తూనే నవోత్సాహమును కలిగించును

ENO SPARKLING ANTACID 'FRUIT SALT'

"ఈనో" మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు లిఖితపరచు చేయబడిన ట్రేడు మార్కులు

గ్రూప్ లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఈ నాడు
అత్యధికంగా
అమ్మకమగుచున్నది

లోమ పూర్తిగా శిరోజములను నలుపు చేయునట్టిది మాత్రమే గాక, దివ్యమైన హేర్ డ్రెస్సర్ కూడా! అందుచేతనే యువకులు, వృద్ధులు, పురుషులు, స్త్రీలు, అందరూ, చాలా ఎక్కువమంది జనులు, భారత దేశమంతటాను, విదేశాలందును, శిరోజములను నలుపుచేసే మరేదీ గానుండా లోమనే వాడుచున్నారు.

లోమ

లోక ప్రసిద్ధయిన శిరోజము లను నలుపుచేయునట్టిది.

సోల్ ఏజెంట్లు
ఎమ్. ఎమ్. ఖంబట్ వాలా,
అహమదాబాద్-1
ఏజెంట్లు:
సి. నరోత్తమ్ అండ్ కం.,
బొంబాయి-2

TEL.

మద్రాసు ఏజెంట్లు మెసర్సు. జి. బలబాయ్ & కంపెనీ, మద్రాసు. ఎగుమతి విభాగం కన్సైనీలకు మెసర్సు. ఎం.ఎం. ఖంబట్ వాలా, అహమదాబాద్. వారిని సంప్రదించండి

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. RadhaKrishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.



హైదరాబాదులో హిమ్రూ, బీద్రీ పరకలు తయారుచేసి పొకర్యాలు అందరికి కల్పించే కేంద్రాలకు సెప్టెంబరు 26 న అఖిలభారత చేతిపనుల సంఘం. అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖమంత్రి శ్రీ అనగాని భగవంతిరావు అధ్యక్షత వహించారు.

భారత్‌కు చైనా నేర్పిన గుణపాఠం

అప్రమత్తతా, ఐకమత్యం అవసరమని నెహ్రూ ఉద్బోధ

పూనా, అక్టోబరు 5:- 'చైనాతో పెద్ద సంఘర్షణ వస్తుందని నేను అనుకోవటం లేదు. అయితే, సరిహద్దు విషయంలో ఇటీవలి పరిణామాల వల్ల మన దేశం ఎల్లప్పుడూ అప్రమత్తంగా, ఐకమత్యంగా వుండాలనేది తెలిసివచ్చింది' అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అన్నారు.

పూనా మునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన గౌరవార్థం సేకు విందు చేసింది అక్కడి శ్రీ నెహ్రూ ఇట్లా ఉపన్యసించారు: ఒక దేశం ఐకమత్యంగా లేకపోతే ఆ బలహీనతను అవకాశంగా తీసుకొని లాభపడటానికి మరొక దేశం ప్రయత్నిస్తుంది. చిన్న చిన్న విషయాలపై మనలో మనకు అనేక విభేదాలు వుండవచ్చు. కాని పెద్దవిషయాల సందర్భంలో మనం అందరం ఒక్కటిగా వుండాలి. దేశం ఎదుర్కోవలసి వచ్చే ఎట్టి సవాల్ నైనా పరస్పరీకరించటానికి సంసిద్ధులమై వుండాలి.

అక్రమత్తంగా వుండటమంటే సైన్యాన్ని సమాయత్తం చేసివుంచటం కాదు. సైన్యం ఎప్పుడూ అన్నిటికీ సిద్ధంగా వుంటుంది. ముఖ్యమైనది ఆ సైన్యానికి వెన్నుదన్నుగా వుండే బలం. అంటే ప్రజలు ఐకమత్యంగా వుండటం, దేశం సౌభాగ్యవంతంగా వుండటం.

ఇతర దేశాలతో స్నేహసంబంధాలు కలిగివుండాలన్నదే మనం విధానంగా పెట్టుకొన్నాము. ఆ విధానం ఫలించిందనటంలో సందేహంలేదు. చైనా విషయంలో కూడా ఆ విధానం సఫలమయిందనే నేను నమ్మాను. కాని టిబెట్టులో ఇటీవలి సంఘటనలూ, భారత చైనా సరిహద్దు సమస్యా ఆ నమ్మకాన్ని కొంతి పడలగొట్టాయి. అయినా సరిహద్దు సమస్య త్వరలో పరిష్కారం కాగలదనే నేను ఆశిస్తున్నాను. ఈ విషయంలో చైనావారి వాదంతో నేను ఏకీభవించలేను. మన వారం ఏమిటో విస్పష్టంచేస్తూ ఇటీవలే వారి ప్రధానికి వ్రాశాను. ఆ లేఖ నిన్న ప్రచురించబడింది కూడా ను. సాధారణంగా దేశాల మధ్య జరిగే పుత్తర ప్రత్యుత్తరాలు ప్రచురించబడవు. కాని క్రిందటివారి చైనా ప్రధాని నాకు వ్రాసిన పుత్తరాన్ని వారు ప్రచురించారు. అందుచేత దానికి నా జవాబును కూడా ప్రచురింపించాను ఇందువల్ల ఈ విషయంలో మన విధానం ఏమిటో, వారం ఏమిటో మన దేశస్థులకూ, యావత్ ప్రపంచానికీ కూడా స్పష్టంగా తెలిసే వీలు కలుగుతుంది.

చైనా, భారతదేశమూ స్నేహంగా వుండటం ఈ రెండు దేశాలకూ మంచిది. ప్రపంచ శాంతికి తోడ్పడుతుంది. అయితే అందునిమిత్తం 'అవసరమూల్యం' చెల్లించటానికి గానీ, లొంగిపోవటానికి గానీ భారతదేశం ఒప్పుకోదు.

డాక్టరు టి. వి. కృష్ణమూర్తి మృతి

కడప, అక్టోబరు 2: మార్కాపురం తాలూకా యెర్రగొండపాలెం కాపురస్థులు డాక్టరు టి. వి. కృష్ణమూర్తి సెప్టెంబరు 15 న వెల్లూరు ఆసుపత్రిలో మరణించారు. వయస్సు 81 సంవత్సరాలు. సంతానంలేదు. భార్యవయస్సు 18 సంవత్సరాలు. డాక్టరు కృష్ణమూర్తి ప్రజాసేవాదృష్టి కలవారు. పేదలపట్ల శ్రద్ధగా వైద్యం చేసేవారు. కడప ఆసుపత్రిలో హౌస్ సర్జన్‌గా కొంతకాలం పనిచేసి ఆతరువాత పొంతపర్సింగ్ హోమ్ పెట్టారు.

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగం

త్వరలో రచనా సంఘ నియామకం

లాహోరు, అక్టోబరు 5: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ అధికారానికి వచ్చి, అక్టోబరు 27 వ తేదీకి సంవత్సరం పూర్తికాగలదు. అనాడు జరిగే తన ప్రభుత్వం వార్షికోత్సవం సందర్భంలో జనరల్ అయూబ్ ఖాన్, పాకిస్తానుకు కొత్త రాజ్యాంగాన్ని సిద్ధం చేయడానికిగాను ఒక సంఘాన్ని నియమిస్తున్నట్టుగా ప్రకటించగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ సంఘానికి పాకిస్తాన్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ముసీర్ అధ్యక్షుడుగా వుండగలరని, పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు శ్రీ అక్తర్ హుస్సేన్, తూర్పు పాకిస్తాన్ గవర్నరు శ్రీ ఎ.కే.ఎఫ్ హుస్సేన్, విదేశమంత్రి శ్రీ మంజూర్ క్వాదిర్, దేశీయ వ్యవహారాల మంత్రి లెఫ్టినెంట్ జనరల్ షేక్, మరి నలుగురు ఆఫీసర్లు సభ్యులుగా వుంటారట.

జనరల్ అయూబ్ ఖాన్ గతవిడాది అక్టోబరులో పాకిస్తాన్ ఇస్లాం రాజ్యాంగాన్ని రద్దుచేస్తూ, కొత్త రాజ్యాంగం సిద్ధంచేయడానికిగాను తానొక సంఘం నియమించగలనని వాగ్దానం చేశారు.

ఇప్పుడు నియమిస్తున్న ఈ సంఘం అక్టోబరులో తనపని పూర్తి చేయగలదని, 1960 అక్టోబరు 27 నుంచి అమలులోకి రాగలదని కూడా తెలుపబడుతున్నది.

సహకారమే రైతుకు శరణ్యం

నెహ్రూ హెచ్చరిక

పూనా, అక్టోబరు 6: భూపతులు చాలా స్వల్పమైనవిగా వుండే దేశంలో రైతు ఆర్థిక స్థితిని బాగుచేయడానికి సహకారపద్ధతి తప్ప మరొకమార్గం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ పేర్కొనారు.

శ్రీ నెహ్రూ కాంగ్రెస్ వారి సమావేశంలో ఉపన్యసిస్తూ సహకార సంస్థలన్నిగ్రామ గ్రామానికీ వ్యాపింపచేయటం కాంగ్రెస్ వారి కర్తవ్యమన్నారు. వచ్చే మూడేండ్లలో దేశమంతటా సేవా సహకారసంఘాలు నెలకొనేటట్లు చేయాలని నాగపూరులో నిర్ణయించుకున్నాము ఆ నిర్ణయాన్ని ఎంతకూ ఆచరణలో పెట్టగలమన్నదానిమీద కాంగ్రెసు భవిష్యత్తు ఆధారపడివుంది. అందుచేత కాంగ్రెసువారు ఇంగుకు సడుంకట్టి పనిచేయాలి. ప్రపంచంలో సేవా సహకారసంఘాలు లేని దేశం ఒకటికూడా లేదు. నాగపూరులో చేసిన నిర్ణయం కొత్తదేమీకాదు. చిరకాలంనుంచీ ఆశయంగా వుంటూవున్నదానికి అక్కడ ఒక ఖచ్చితమైనరూపం ఇచ్చుకున్నాము. సమిష్టిగా సేద్యంచేసుకోవటం సమ్మతమయితే రైతులు సహకారసేద్య సంఘాలలో చేరవచ్చు. అంతేగాని వాటిలో చేరితీరాలనే బలవంతం ఏమీలేదు. చేరినంతమాత్రాన స్వంతభూమి వారికి కాకుండా పోగు. ఎప్పుడుపడితే అప్పుడు వారు సంఘాలలోనుంచి తిప్పుకోవచ్చు. ఎవరిభూములను వారు పాలుచేసుకోవచ్చు అని శ్రీ నెహ్రూ అన్నారు.

పారిశ్రామిక నగరాల నిర్వహణకు సంస్థలు

రాష్ట్రాలలో విడి విడిగా ఏర్పాటు: మనూభాయ్‌షా వివరణ

పూరీ, అక్టోబరు 5: భారత ప్రభుత్వము పరిశ్రమల శాఖలో మంత్రి, అఖిల భారత లఘుపరిశ్రమల బోర్డు అధ్యక్షుడు మనూభాయ్‌షా నేడిచ్చట మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలోనూ పారిశ్రామిక నగరాల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం నుంచి పూర్తిగా స్వీకరించడానికి ప్రతి రాష్ట్రంలోను లఘు పరిశ్రమల కార్పొరేషన్‌లు ఏర్పాటుచేయదలుస్తున్నట్టు ప్రకటించారు. ముడిపదార్థాల సేకరణ, ముడిపదార్థాలు నిల్వపడిపోయి, మార్కెటు వసతులు, వాయిదాలమీద చెల్లింపు పద్ధతిని యంత్రాల కొనుగోలు వంటి సౌకర్యాలను కూడా ఈ కార్పొరేషన్ ద్వారా కలిగిస్తారు.

అఖిల భారతి లఘుపరిశ్రమల బోర్డు 14 వ సమావేశానికి మంత్రి శ్రీ షా నేడిచ్చట ప్రారంభోత్సవం చేశారు. ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ దీనికి అధ్యక్షత వహించారు.

దేశంలో పారిశ్రామికాభివృద్ధికి లఘుపరిశ్రమలు పునాదిగా వుండగలవని, వానిద్వారానే భారీ పరిశ్రమల అభ్యున్నతి జరుగుతుందని కూడా మంత్రి శ్రీ షా అన్నారు. ఎంతమంది పనివారు కలరనే దానితో నిమిత్తంలేకుండా, భూమి, భవనాలు, యంత్రాలు వగైరాలన్నీ చౌరీ అయినులక్షలు అంతికు లోపు పెట్టుబడి అవసరం కాగలవానిని లఘుపరిశ్రమలుగా పరిగణిస్తున్నారని వివరించారు. వీనికి కావలసిన పరపతి సౌకర్యాలు, సాంకేతిక సహాయం, మార్కెట్ వసతులు వగైరా సంస్థల రూపంలో ఇప్పటికి సమకూరినవని, ఇకనుంచి లఘుపరిశ్రమల ద్వారా హెచ్చుమందికి పనులుచూపడం బాధ్యపడగలదని అన్నారు.

పరపతి సౌకర్యాలకు గాను, రిజర్వు బ్యాంకివారు 1960 జనవరి 1 నుంచి పరపతికి గ్యారంటీ పథకం అమలు జరపగలరని, ప్రభుత్వం ఎన్నిక చేయగల 42 జిల్లాలలో దీనిని అమలు జరిపి, ఫలితాలు చూడగలరనికూడా మంత్రి శ్రీ షా వివరించారు.

వరద బాధితులకు సహాయం

శ్రీమతి వాణీ రమణరావు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 4:— భద్రాచలం, నూజివీడు తాలూకాలలో వరదవల్ల నష్టపడిన రైతులకు పంటరుణాలు పంపిణీలూ ఎరువులను సప్లయి చేయించి వడ్డీలేని అప్పులను ఇప్పించవలసినదిగా ప్రభుత్వానికి శాసనసభ్యురాలు శ్రీమతి పి. వాణీరమణరావు విజ్ఞప్తి చేశారు. ఆ రెండు తాలూకాలలో వరదవల్ల నష్టపడిన ప్రాంతాలలో శ్రీమతి వాణీరమణరావు పర్యటించి వచ్చి ఇట్లా చెప్పారు: "గోదావరి ఒడ్డుమీద ఉన్న దాదాపు అన్ని గ్రామాలూ వరదనీటిలో మునిగినవి. పంటలు పూర్తిగా కొట్టుకుపోయినవి. వరదలలోనూ, ఆతిరువాతా కూడా, పబ్లిక్ లెక్కరూ, ఇతర అధికారులూ ప్రజా సహకారంతో వరదబాధితులకు చాలా సహాయం చేశారు. బియ్యమూ, జొన్నలూ పంచిపెట్టారు. కొన్నిచోట్ల బియ్యం, జొన్నలూ, బెల్లం, కిరసిన్ వంటి జీవిత అవసర వస్తువులన్నీ తిక్కు వరలకు సప్లయి చేశారు."

"గోదావరి కట్టలను ముఖ్యంగా గుమ్మగూడెం, భద్రాచలంలవద్ద పటిష్టం చేసే గట్టి యేర్పాట్లు చేయించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఈ రెండు చోట్లా వరదలు ప్రతియేడూ వచ్చే ప్రమాదంగా తయారయినది. భద్రాచలం ఏజెన్సీలో గుమ్మగూడెం ముఖ్యమైనది. గుమ్మగూడెం కొలవకట్ట ఎత్తును 0/4 నుంచి 0/6 గా కొరకట్ట ఎత్తుకు పెంచి, పద్మశాలనుంచి కూనవరందాకా కరకట్టను నిర్మించటం అవసరం."

"ఈ యేడు గోదావరికి ఇంత విపరీతంగా వరద రావడానికి శబరి పొంగడమే చాలావరకూ కారణం కనుక వరద నిరోధక పథకంగా శబరికి త్వరగా ఒక ప్రాజెక్టును నిర్మించడం అవసరం. గోదావరి కట్టమీద గ్రామాలలోని ప్రజలకు మెట్ట ప్రదేశాలలో నివేశన స్థలాలను మంజూరు చెయ్యాలి."

"ఈ వరదల వ్యవహారమంతా పరిశీలించేందుకూ, నా కొయాన పొక్కల్యాల నిబంధనలను వరద పరిస్థితులకు అనుగుణంగా సవరించేందుకూ ఒక సంఘాన్ని నియమించాలి. తెలంగాణా గ్రామాలకు కూడా, వరద నీళ్లలో పడవలవంటివి ఉపయోగపడేటానికి వీలుగా ఈ నిబంధనలను సవరించవలసిన అవసరం ఇప్పుడు ఏర్పడినది. డెల్టాప్రాంతాలలో ఇప్పుడు ఉన్నటువంటి వరద నిరోధక పథకాల సంఘంవంటి సంఘాన్ని మెట్టప్రాంతాలకు కూడా ఉపయోగపడేట్టు శాశ్వతి పదతిలో యేర్పాటు చెయ్యాలి."

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్
స్థాపితం: 1911.
హెడ్ ఆఫీసు: బొంబాయి
పై బ్యాంకు యొక్క పే ఆఫీసు
తణుకు, పశ్చిమ గోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ నందు నేడే ప్రారంభింపబడును.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

దసరా సంచిక

[14-10-59]

ప్రత్యేకాకర్షణలు

500 మందిపైగా వనితలు,
500 మంది బాలబాలికలు
పాల్గొన్న రచనల
పోటీ ఫలితాలు

★

కథలు

అల్లూరి సంచికతనం: అరవింద
సంజీవనుడు అ-కె: ఆర్. వి. జి. కృష్ణమూర్తి
మనసులో సొగసు: అవసరాల రామకృష్ణరావు

ఇంకా సినిమా, నుడికట్టు, రాజధాని కబుర్లు, న్యూఢిల్లీ లేఖ, దేవీ నవరాత్రులు (వ్యాసం), పండుగ బొమ్మలు మొదలైన విశేషాలు.

రాశిఫలాలు
[దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి]

ప్రతివారు విధిగా చదివి తిరవలసిన సంచిక.